File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

10010

Estd 1926

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Regd. No. 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
8 నెలలకు	"	7-00
విడిగా పి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్ నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

శ్రీవినోబా సూత్రానికి ఏడురాష్ట్రాల ఆమోదం

వార్ధా, ఫిబ్రవరి 15: భాషా వివాద విషయంలో నిరాహార దీక్ష పూనిన శ్రీ వినోబాభావే త్రిసూత్ర పరిష్కార మార్గాన్ని అంగీకరించేందుకు బెంగాల్, యు.పి., కేరళ, మద్రాస్ మొదలగు ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారు. వీరంతా వినోబాకు తంతులు పంపారు. మరికొందరినుండి కూడా తంతులు రావచ్చునని తెలుస్తున్నది.

గతరాత్రి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులలో కొందరితో టెలిఫోన్ ద్వారా మరికొందరితో వైర్లెస్ ద్వారాను కేంద్ర దేశీయాంగ వ్యవహారాల మంత్రి శ్రీ నందా సంభాషణలు జరిపారు.

సంపుటి 18 సంచిక 45 • హైదరాబాదు 16 ఫిబ్రవరి, 1965 మంగళవారం • 4 పేజీలు 7 పైసలు

హిందీవ్యతిరేకోద్యమంసాకుతో రాష్ట్రంలోని కొన్నిప్రాంతాలలో తుంటరులవిజృంభణ

రౌడీమూకలచేనెల్లూరురైలుస్టేషన్‌దగ్ధం

పోస్టాఫీసుకునిప్పుపెట్టియత్నం: పోలీస్‌కాల్పుల్లోఇద్దరిమృతి

కర్నూలులో ప్రధాని దిష్టిబొమ్మ కాల్చివేత: ఆంధ్రప్రదేశ్‌కు చెడుపేరు తేవలదని రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

నెల్లూరులో కర్ఫ్యూవిధింపు; మద్రాసు-ఢిల్లీ రైలుబండ్ల రాకపోకలకు అంతరాయం: కాకినాడ పట్టణంలో దుకాణాలు, సినిమాలుమూసివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 16

మద్రాస్‌లో సద్దుమణిగిన హిందీ వ్యతిరేకఉద్యమం మన రాష్ట్రం లోని సరిహద్దు జిల్లా నెల్లూరులో తలఎత్తి తీవ్రరూపం ధరించినది. నేటి ఉదయం నెల్లూరు రైలుస్టేషన్ (ఉత్తర)పైదాడిచేసిన తుంటరిమూకలను అదుపులో పెట్టేందుకు రెండుసార్లు పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరికొందరికి గాయాలు తగిలాయి. నేటిరాత్రి నెల్లూరులో కర్ఫ్యూ విధించబడింది.

రౌడీమూకలు నెల్లూరు (దక్షిణ) రైలుస్టేషను తగులబెట్టి, మరికొన్ని ముఖ్య ప్రదేశాలలో దౌర్జన్యాలకు పూనుకొని అంతటితో ఆగక పోస్టాఫీసుపై విరుచుకొనిపడి రాళ్ళు రువ్వి భవనానికి నిప్పంటించ ప్రయత్నించారు. హిందీ వ్యతిరేకనినాదాలుచేసిన ఈ ప్రదర్శకులు పోస్టాఫీసు భవనాన్ని కాపాడవచ్చిన అగ్నినిర్వాపకదళం వాహనాన్ని ధ్వంసంచేసిన సంఘటనలో ఒక డ్రైవర్ కూడ గాయపడ్డాడు.

కర్నూలు కళాశాల విద్యార్థులు నిన్నటిదినం ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి దిష్టిబొమ్మను పట్టణ ముఖ్యవీధులలో ఊరేగించి ఆ తరువాత దానిని తగులబెట్టారని, కర్నూలు తుంటరుల దౌర్జన్యకాండలను వివరించిన వార్తలు తెలుపుతున్నవి.

నెల్లూరు దక్షిణ రైల్వే స్టేషను దగ్ధమైనందున ఈరోజు సాయంత్రము మద్రాసు నుండి బయలుదేరి ఢిల్లీ వెళ్ళవలసిన డీలక్స్ ఎక్స్‌ప్రెస్ ఒకయుదేరకుండానే నిలిపి వేయబడినదని మద్రాసు రైల్వే అధికారులు ప్రకటించిన ఒక వార్త తెలుపుతున్నది.

మద్రాసుకు ఢిల్లీనుండి రానున్న జనతా-గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లు కూడా అక్కడికి ఆలస్యముగా చేరవచ్చునని మద్రాసు వార్త తెలుపుతున్నది.

జనం నెల్లూరు స్టేషనుమీదకి దాడి చేస్తూ ఉధృతముగా హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు.

గస్తీ ఏర్పాట్లు

నగరంలో ఈ ఉదిక్త పరిస్థితి దృష్ట్యా అన్నికళాశాలలు, అన్ని ఉన్నతపాఠశాలలు, విద్యాసంస్థలు, మూసివేయబడ్డాయి. నెల్లూరు దక్షిణ రైల్వేస్టేషను పరిసరాల్లోను, నెల్లూరు నగరములోను, పోలీసులు, హోంగార్డు దళాలవారు గస్తీ తిరుగుచున్నారు.

ఈఉదయం ప్రదర్శకుల గుంపు నెల్లూరు మెయిన్ స్టేషన్‌కు కూడా వెళ్ళి అక్కడ ఆగిఉన్న విజయవాడ-గూడూరు రైలులోని ప్రయాణీకులనందరిని దిగిపోవలసిందిగా హెచ్చరికలుచేశారు. ప్రయాణీకులంతా దిగిపోయిన పిమ్మట ఉదిక్త ప్రదర్శకులు బోగీలను రాళ్ళతోకొట్టి ధ్వంసము చేశారు. రైలులోగీలకగల కిటికీగాజు పలకలను చిన్నాభిన్నం చేశారు. స్టేషన్‌లోని విద్యుత్‌గడియారాన్ని కూడా జనం నాశనంచేశారు. ఆపిమ్మట ఈ ఉదిక్త జనసమూహ దృష్టి స్టేషన్‌లోని బుక్‌స్టాల్ పైకి పోయింది. అక్కడి నుండి వారు దక్షిణ కేబిన్ వైపు పోయి కేబిన్‌కి నిప్పు పెట్టివేశారు.

లెవెల్ క్రాసింగ్ సమీపాన గల రైలే బాట్ హౌస్‌కూడా నేడు ఈ జనసమూహం చేతులలో పూర్తిగా ధ్వంసమైంది. తరువాత జనం అక్కడ పడిఉన్న విడిరైలు పట్టాలను యెత్తి తీసుకువచ్చి రైలుదారికి అడ్డంగా పడవేశారు. ఆ విధంగా రైళ్ళ రాకపోకలను ఆటంక పరిచారు.

పోలీసుల చర్య

పోలీసులు వచ్చి బాష్పవాయు ప్రయోగం జరిపించి జనాన్ని చెదరగొట్టారు. కాని జనం విసిరిన రాళ్ళు తగిలి కొందరు పోలీసులు గాయపడ్డారు. పిమ్మట స్టేషన్ భవనాన్ని ఉన్నత పోలీసు అధికారులు కూలబడ్డారు. కలెక్టరు, ఆర్. డి. ఓ. తాసిల్దారు కూడా అల్లర్లు జరిగినస్థలానికి వచ్చారు.

నేడు నెల్లూరు నగరమంతటా పూర్తిగా హర్తాల్ జరిగింది. వ్యాపార సంస్థలన్నీ మూసివేయబడ్డాయి. రాకపోకలన్నీ స్తంభించాయి. నెల్లూరు నుండి జిల్లాలోని యెక్కడికిగాని నేరుగ బస్సులు నడుపనేలేదు. నెల్లూరుకు మరో ప్రాంతంనుండి బస్సులు రాను కూడా లేదు. నగరంలోని హిందీ బోర్డులన్నింటిని ఎవరికివారే తొలగించివేశారు.

కర్నూలు సంఘటనలు

కర్నూలు కళాశాల విద్యార్థులు నిన్న సాయంత్రం ప్రధాన మంత్రి దిష్టిబొమ్మను ఊరేగించి తగులబెట్టారు.

ఆ తరువాత ఉస్మానియా కళాశాల, వైద్యకళాశాల ప్రభుత్వ శిక్షణ కళాశాల విద్యార్థులు బహిరంగ సభ జరిపారు. అధికారభాష విషయంలో స్వీయ జవహర్ లాల్ నెహ్రూ హామీలు అమలు జరుపబడగలవని హిందీయేతర ప్రాంతాలవారికి శాసన రూపంలో గ్యారంటీ ఇవ్వబడాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సభ ప్రశాంతంగా ముగిసింది. అయితే యిందుకు తుంటరులు బుద్ధి నుంచులని చెప్పుకొనేందుకు వీలులేదు. వర్షం కురవడంవల్ల అందరు ప్రశాంతంగా వెళ్ళిపోయారు.

హిందీ "బలవంతపు అమలు"ను నిరసిస్తూ 81మంది వైద్య కళాశాల విద్యార్థులు ఈనెల 12 వ తేదీన 24 గంటల నిరాహార వ్రతం పూనారు. మరొక 18మంది విద్యార్థులు ఆ మరునాడు ఇదేపనిచేశారు. స్థానికకళాశాల విద్యార్థినులు యిద్దరు, ఉన్నత పాఠశాలకుచెందిన అమ్మాయిలు మరొక 11మందికూడా నిరాహారదీక్షపూనారు మహిళా కళాశాల హాస్టల్ నిరవధికంగా మూత వేయబడింది.

కాకినాడలో అల్లర్లు

కాకినాడ కళాశాల, పాఠశాలల విద్యార్థులు నేడు తరగతులకు ఎగ

రాష్ట్రప్రభుత్వానికి ఎద్దులజత కానుక

బర్లాండు రైతులపక్షాన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కానుకగా పంపబడిన ఎద్దులజతను ఈ నెల 12 న పశుసంవర్ధకశాల ఆవరణలో జరిగిన దౌత్యప్రతినిధి యమ్ ఆర్. విలియమ్‌వార్‌నాక్ మంత్రి పి. సికి అప్పగించుతున్నదృశ్యం

హిందీ పట్ల అసహనం మానాలి

—దక్షిణాది ప్రజలకు గోల్వాల్కరు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

హిందీ పట్ల దక్షిణాది ప్రజలు అసహనాన్ని మానాలని భాషాసమస్యపై నిర్మాణాత్మకంగా ఆలోచించాలని ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ విజ్ఞప్తి చేశారు.

రాంలీలా గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ గోల్వాల్కర్ ప్రసంగించారు దక్షిణాదిలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళన తప్పు త్రోవను పట్టిందేనని దేశభక్తిరహితమైనదని అట్టి ఆందోళనలు జాతిని బలహీన పరచగలవని అన్నారు వీరు.

భారత దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య లింకు భాషగా హిందీని అభివృద్ధిపరచాలన్న నిర్ణయానికి ప్రభుత్వము కట్టుబడి ఉండాలని వీరు వామపక్షపార్టీ హిందీని బాయ్‌కాట్ చేయాలని కేకలువేస్తూ ప్రదర్శనలు జరిపారు.

దాదాపు వ్యాపార సంస్థలన్నీ కిరాణాదుకాణాలు కాఫీ హోటళ్ళతో సహా తుంటరుల దాడిభయానికి మూసివేయబడినవి. సినిమాలుకూడవదలలేదు.

ఇంగ్లీషును అధికార భాషగా చేర్చేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించవలయునని, రంగరాయ వైద్యకళాశాల విద్యార్థులు నిన్న ఒక తీర్మానంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోస్టాఫీసు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు దుర్దేహక్షుని పోలీసు కాపలా ఉంచబడింది.

హిందీ పట్ల దక్షిణాది ప్రజలు అసహనాన్ని మానాలని భాషాసమస్యపై నిర్మాణాత్మకంగా ఆలోచించాలని ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ విజ్ఞప్తి చేశారు.

రాంలీలా గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ గోల్వాల్కర్ ప్రసంగించారు దక్షిణాదిలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళన తప్పు త్రోవను పట్టిందేనని దేశభక్తిరహితమైనదని అట్టి ఆందోళనలు జాతిని బలహీన పరచగలవని అన్నారు వీరు.

భారత దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య లింకు భాషగా హిందీని అభివృద్ధిపరచాలన్న నిర్ణయానికి ప్రభుత్వము కట్టుబడి ఉండాలని వీరు పోరారు. ఆందోళనలు ఎప్పుడూ ప్రమాదకర పరిస్థితుల సృష్టిస్తాయి. ప్రభుత్వం ఈవరకే తీసుకున్న నిర్ణయాల మార్పుదానికి ఆందోళనకారులు మారుగా సత్ప్రవర్తనలు చర్చలమార్గాన్ని అనుసరింపవచ్చని వీరన్నారు.

దేశపు మిగతా భాగాలలో హిందీకి అనుకూలముగా ఆందోళన పాల్పడ్డం ప్రమాదకర పరిస్థితుల సృష్టిస్తాయి. ప్రభుత్వం ఈవరకే తీసుకున్న నిర్ణయాల మార్పుదానికి ఆందోళనకారులు మారుగా సత్ప్రవర్తనలు చర్చలమార్గాన్ని అనుసరింపవచ్చని వీరన్నారు.

దేశపు మిగతా భాగాలలో హిందీకి అనుకూలముగా ఆందోళన పాల్పడ్డం ప్రమాదకర పరిస్థితుల సృష్టిస్తాయి. ప్రభుత్వం ఈవరకే తీసుకున్న నిర్ణయాల మార్పుదానికి ఆందోళనకారులు మారుగా సత్ప్రవర్తనలు చర్చలమార్గాన్ని అనుసరింపవచ్చని వీరన్నారు.

ఆచార్య వినోబాభావేకు శ్రీ బ్రహ్మానందరెడ్డి తంతి

నిరాహార వ్రతాన్ని విరమించవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు సర్వోదయ నాయకుడు శ్రీ వినోబాభావేకు తంతి పంపారు.

"మీరు నిరాహార వ్రతము పూనడమువల్ల ప్రభుత్వము ప్రజలూ చాలా ఆందోళన పడుతున్నారు. మీసూత్రం మాకు ఆమోదయోగ్యమైనదేనని మీ ప్రాణం దేశానికి చాలా అమూల్యమైనది. నిరాహారదీక్ష విరమించవలసినదిగా విజ్ఞప్తి" అని ఈ తంతిలో పేర్కొనబడింది.

మధ్యప్రదేశ్ అమోదం

అధికార భాషా సమస్య పరిష్కారానికి సర్వోదయ నాయకుడు శ్రీ వినోబాభావే చేసిన మూడు అంశాల సూత్రాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించినది. ఈ విషయములో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా ఆచార్య భావేకు నేడొక తంతి పంపుతూ, "దేశానికి మీరు అందుబాటులో ఉన్న అమూల్య నిధివంటివారు దయచేసి నిరాహార దీక్షను విరమించ అంగీకరించండి మేమంతా మీ ప్రతిపాదనను సరళతులను శిరసావహించగలము" అని తెలియజేశారు.

హిందీని మాట్లాడేవారు హిందీయేతర రాష్ట్రాలవారికి ఇష్టము లేకుండానే వారిపై హిందీ భాషను బలవంతాన ప్రయోగించే హక్కును కలిగి లేరు అలాగే, హిందీయేతర రాష్ట్రాల వారు కూడా, విదేశ భాషయైన ఇంగ్లీషును హిందీ రాష్ట్రాల ప్రజలపై, ఏ ఒక్క భారతీయునిపై రుద్దేహక్కును కలిగిలేరు. అందువలన క్లిష్ట సమయములో మీరు చూపిన పరిష్కార మార్గము చాలా ఉచితముగా మార్గదర్శకముగా ఉంది. అందుకు మాకృతజ్ఞత అని కూడా శ్రీ మిశ్రా సర్వోదయ నాయకునకు తెలియజేశారు.

ముఖ్య మంత్రి విజ్ఞప్తి

భాషా సమస్యపై అల్లరి, చిల్లర చర్యలకు పాల్పడి రాష్ట్రానికి చెడుపేరు తేవలదని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం ఒకవిజ్ఞప్తి చేశారు.

రాష్ట్రప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొనే, ఇంతకుముందే కేంద్ర ప్రభుత్వంతో అధికార భాష విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు. చట్టబద్ధమైన హామీనికూడ రాష్ట్ర ప్రభుత్వం కోరినట్టు ఆయన తెలియజేశారు. బహుశా ఈవాదన ముఖ్యమంత్రుల సమావేశంలో ఆమోదింపబడవచ్చునని ఆయన అన్నారు.

మానవాళిమనుగడకు మాస్కో ఒప్పందాన్ని అందరూ ఆమోదించాలి

సమస్త రాజ్యాలవారికి భారత రాష్ట్రపతి, ఫిన్లాండ్ అధ్యక్షుని సంయుక్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

సర్వవిధ అణ్వస్త్రపరిశోధనల నిషేధానికివీలుగా రూపొందించబడిన మాస్కో ఒప్పందంపై సంతకాలు చేయడానికై ప్రపంచములోని అన్నిదేశాలు తక్షణచర్యలు గయికొనాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఫిన్లాండు అధ్యక్షుడు శ్రీ కెక్కొనెన్ నేడు చేసిన సంయుక్త ప్రకటనలో తమఆశాభావం వ్యక్తపరిచారు.

మానవాళి మనుగడకు, యుద్ధప్రమాదాన్ని తగ్గించుటకై అణ్వస్త్రాల నిషేధం నిరాయుధీకరణ అత్యవసరమని ఇరువురుఅంగీకరించారు పరస్పర స్నేహ, విశ్వాస వాతావరణంలో జరిగిన చర్చలలో ఉభయదేశాల మధ్య వాణిజ్య, సాంకేతిక, పారిశ్రామిక, సాంస్కృతికరంగాలలో సంబంధాలు ఇతోధికంగా పెంపొందింపబడటానికై తీసుకోవలసిన చర్యలను పరిశీలించాలని నిశ్చయించబడినది.

పరస్పరాంగీకారముపై కుదుర్చుకొన్న తేదీలో ఫిన్లాండు దేశము పర్యటించుటకై రాష్ట్రపతి రాధాకృష్ణన్ అంగీకరించారని ఈ ప్రకటనలో తెలుపబడ్డది.

అంతర్జాతీయ శాంతి భద్రతలు పరిరక్షించుటలో ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రను గురించి ఇరువురు రాజ్యాధినేతలు నొక్కి వక్కాణిస్తూ, సమితిని, అనుబంధ సంస్థలను బలపరిచే విషయములో తమ నిశ్చయాన్ని తిరిగి ఉద్ఘాటించారు

రాష్ట్రఅసెంబ్లీకి శ్రీరాం భూపాల్ రెడ్డి డోన్ నుండి ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 15

డోన్ నియోజకవర్గము నుండి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సి. రాంభూపాల్ రెడ్డి (కేంద్ర మంత్రి నీలం సంజీవరెడ్డి అల్లుడు) రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు. వీరు స్వతంత్ర అభ్యర్థి శ్రీ సి. వెంకటప్పపై 15,000 ఓట్ల అధికంతను సంపాదించారని ఇక్కడాందిన వార్తల బట్టి తెలియుచున్నది.

శాసనసభకు శ్రీ నీలం సంజీవరెడ్డి రాజీనామా ఫలితముగా అవసరమైన ఈ ఉప ఎన్నికలో పోటీగు నిన్న జరిగినది.

20వేల ఉపాధ్యాయుల నిరశన దీక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

తమ ఉద్యోగ పరిస్థితుల అభివృద్ధి పరచాలని కోరుతూ దేశపు వివిధ భాగాలతో 20 వేల మంది ఉపాధ్యాయులు నిన్న నిరశన దీక్ష బూనారు. వీరు గత సంవత్సరం రాష్ట్రపతికి సమర్పించబడిన మెమొరాండములోని 11 అంశాలుఅమలుపరచబడాలనికోరారు.

ఈ మెమొరాండంలో నాల్గవప్రధానకలో విద్యార్హత రు. 2200 కోట్లు కేటాయించాలని విద్యను ప్రత్యేకాంశంగా గుర్తించాలని ఉపాధ్యాయులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని కోరబడినది.

మార్చి 7 వ తేదీలోగా ఏమీ తేలకపోతే అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ 48 గంటల నిరశన దీక్షనుజరుపగలదని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రామ్‌ప్రకాశ్ గుప్త తెలిపారు

సాగే యీ కార్యక్రమము మార్చి 22వ తేదీన ప్రారంభమవుతుంది.

విదేశ వ్యాపార పద్ధతులూ, సరళిని గురించి, మెలకువలను గురించి వివిధ స్థాయిలలో నిర్వాహక సిబ్బందికి తర్ఫీదు ఇచ్చేదుకు యీ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను నిర్వహించ తలపెట్టింది. మూడు వారాల పాటు జరిగే యీ శిక్షణ తరగతులు ఇవి మూడవది.

వ్యవసాయపరికరాలఉత్పత్తికి నాల్గు కార్పొరేషన్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర పంజాబులలో వ్యవసాయ పరికరాలఉత్పత్తికై వ్యవసాయ సంబంధ పారిశ్రామిక కార్పొరేషన్ల స్థాపనకు తోడ్పడ కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయాన్ని ఆధునికంచేసే ఉత్పత్తిని పెంచుటకు ఈ కార్పొరేషన్లు వ్యవసాయ పరికరాల తయారీ ద్వారా దోహదమిస్తాయి. ఒక్కొక్క కార్పొరేషన్ రు. 2 కోట్ల మూలధనంతో పర్వరచబడుతాయి. ఈ మొత్తంలో 25 శాతం కేంద్రం పెట్టుబడి పెట్టగలదు: ప్రతికార్పొరేషన్‌కు మూడు డివిజన్లుంటాయి. అవి ఉత్పత్తి విభాగం, వ్యవసాయ క్షేత్రపు పనివిభాగం, ఋణవిభాగం.

మార్కెటింగ్ రంగంలో మూడు వారాలు శిక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

విదేశ వ్యాపార భారత సంస్థ న్యూఢిల్లీలో అంతర్జాతీయ మార్కెటింగు శిక్షణ తరగతులను నిర్వహించ తలపెట్టింది. మూడు వారాల పాటు

మద్రాస్ సంఘటనలకు ప్రధాని విచారం

న్యూఢిల్లీ, ఫిబ్ 15

భారతదేశంలోకానీ, మరొక చోటకానీ దౌర్జన్యానికి పూనుకొనడ వల్ల సమస్యలు పరిష్కారం కాజాలవని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి నేడు ప్రకటించారు.

"అరబ్ ప్రపంచం-భారత దేశం" అనునంశముపై ఇప్పుడొక గోష్ఠిని పార్లమెంటు మద్రాసు సంఘటనలను ప్రస్తావించి, భాషాసమస్యపై అక్కడ జరిగిన సంఘటనలవల్ల ప్రజలు కష్టనష్టాలకు గురి అవడం పట్ల ప్రధాని తమ విచారాన్ని వెలిబుచ్చారు.

1964లో సోవియట్ రష్యా సారస్వతం

మాస్కో, ఫిబ్రవరి 15

వాడిమిర్ బ్రగ్నేవ్ కూ సోవియట్ వార్తాపత్రికలకూ వచ్చిన అసంఖ్యాకమైన జాబులనుబట్టి 1964లో సోవియట్ పాఠకులు, నెర్గి అలిగిన్ రచించిన "ఇర్కిష్ నదితీరాన" అనే కథను ఉత్తమ రచనగా ఎంచుతున్నట్టు కనబడుతుంది.

అలిగిన్ రచించిన ఆ కథ లెనిన్ బహుమతి కోసం పంపబడింది. అలిగిన్ వైజ్ఞానిక రచయితల్లో "మధ్య" తరానికి చెందినవారు. ఆయన విజ్ఞాన శాస్త్రవేత్త. వైజ్ఞానిక రంగంలో భూగర్భజల శాస్త్రజ్ఞులుగా పనిచేస్తున్నారు. అలిగిన్ రచించిన ఆ కథ, సమష్టి వ్యవసాయోద్యమ ప్రవేశపెట్టిన సంస్కరణలను గురించి తెలియజేస్తుంది. న్యాయమైన నూతన జీవితము కోసము జరుగుతూ వచ్చిన పేద రైతులను గురించీ సమష్టి వ్యవసాయ శాలను నెలకొల్పడంలో స్టాలిన్ పరిపాలనలో అవలంబించబడిన నిరంకుశ పద్ధతులను గురించీ వివరిస్తుంది. శైలి బాగుంది. భాషలో ఉన్నజ్ఞ కనిపిస్తుంది. పాత్రలలో నిండుతనం, ఆకర్షణ వున్నాయి.

1964 సోవియట్ నవలల్లో పేర్కొనతగినది కాన్‌స్టాంటిన్ సిమొనోవ్ రచించిన "పుట్టుకతోనే ఎవరూ సైనికులు కారు" అన్నది. యుద్ధాన్ని గురించి ఆయన వరుసగా రచిస్తున్న నవలల్లో ఇది ఒకటి. 1952లో ఆయన "పోరాటంలో సహచరులు" అనే నవలను రచించారు. తర్వాత పన్నెండు సంవత్సరాలకు యీ నవల వెలువడింది.

వాతావరణంలో క్రొత్త మార్పు

పశ్చిమబెర్లిన్ (డాడ్) ఫిబ్రవరి 15

భూమధ్యరేఖపైన 80 కిలోమీటర్ల ప్రాంతాలలో భూర్పు-పశ్చిమ దిశల వాయువులు నిరంతరం మారుతూ వుండడాన్ని "బెర్లిన్ పరిణామం" అని అంటున్నారు. హఠాత్తుగా ఉష్ణోగ్రతలు మారడాన్ని బెర్లిన్‌లో నిపుణులు ముందుగా కనుగొన్నారు. వాతావరణ రంగంలో ఇది క్రొత్త అంశంగా పేర్కొంటున్నారు. వాతావరణంలో ఈ మార్పువల్లనే ఉత్తరగోళంలో వత్తిడి తక్కువగా ఎక్కువగా వుండే మండలాలు, వాని ఉష్ణోగ్రతలలో మార్పులకు కారణంగా ఉదాహరిస్తున్నారు.

(యు.పి. ఎస్.)

న్యూస్‌ప్రింట్ కోటా దిగుమతి హెచ్చింపు

స్వతంత్రపార్టీ సుముఖత

బొంబాయి, ఫిబ్రవరి 15

ప్రస్తుతము దిగుమతి చేసుకొనబడుతున్న న్యూస్ ప్రింట్‌లో తగు విధముగా సమంజసమైన మొత్తాన్ని హెచ్చింపు చేయాలని కోరుతూ, దీని సాధనకు ప్రయత్నించుచున్న భారత దేశపు పత్రికల వారిపట్ల స్వతంత్ర పార్టీ సానుభూతిని తెలియజేసింది.

భారత రాజ్యాంగ ముఖ్యధ్యేయాలలో పత్రికలకు సంపూర్ణ స్వేచ్ఛ ఉండవలెననే విషయముకూడా ఒకటనీ అందువలన పత్రికలను పోత్సహించాలని స్వతంత్రపార్టీ ఒక తీర్మానములో పేర్కొన్నది.

కర్నూలులో గీతోపన్యాసములు

కర్నూలు, ఫిబ్ర 15

కర్నూలు పట్టణంలో గత 27నుండి ఈనెల 14వ తేదీన వరకు శ్రీ భగవద్గీతలోని మూడవ అధ్యాయము పై (కర్మయోగం) శ్రీ స్వామిచిన్మయానంద గీతోపన్యాసములు స్థానిక బిర్లా దేవాలయంలో అతివైభవంగా జరిగినవి. ప్రతిరోజు ఉదయం జిల్లా పరిషత్తులో కెనోపనిషత్తు భజగోవిందం కూడా శ్రీస్వామిజీ ఉపన్యసించారు. 141వ గీతాయజ్ఞానికి కర్నూలు పుర జనులు ప్రతిరోజూ వేలమంది హాజరైనారు.

మరో గంటలో మీకో ఇల్లు

ఉలమ్(డాడ్), ఫిబ్రవరి 15

గాలిపీచులనే ఒక కృత్రిమ పదార్థముతో కొత్త గృహాలను, పని ప్రారంభించిన కొన్నిగంటలలో పూర్తి చేయవచ్చు. ఉక్కుగొట్టాలు, గాజు పీచు లాంటివి వగైరాలతో నిర్మించే ఈ భవనము బరువు, స్థిరత్వం, వాతావరణానికి తట్టుకొనడం, వ్యయం వగైరాలలో మామూలు భవనాలకు ఎంత మాత్రం తీసిపోదు. బీఐ-చ్-ఐస్ సగరానికి చెందిన ఇంజనీరు డైట్రిచ్ స్మిడ్ దీనిని రూపొందించాడు. దీనిలో తొలిని వాసికూడా ఆయనే. ఇలా పొందిన అనుభవంతోనే దీనిని విరివిగా ఉత్పత్తి చేయాలనే నిర్ణయానికి వచ్చాడు. దీని నిర్మాణానికి ప్లాస్టిక్ మామూలు కలపకూడా వాడతారు

(యు.పి ఎస్.)

పరిశ్రమలలో అధికోత్పత్తి

— 101 —

పరిశ్రమల రంగములో అధికోత్పత్తి, యాజమాన్యము, ఈ రెండింటికిగల సంబంధాలను గురించి చర్చించడానికి రెండు రోజుల క్రిందట హైదరాబాదు నగరములో ఒక సదస్సు జరిగినది. పారిశ్రామిక రంగములో అధికోత్పత్తి, యాజమాన్యములను గురించి చర్చించడానికి జరిగిన ఈ సదస్సులో కార్మిక వర్గానికి, యాజమాన్యానికి ప్రీతి నిధ్యము వహించుచున్న వారు కొందరు పాల్గొనగించినారు. మన పారిశ్రామిక రంగములో దిన దినము యెదురగుచున్న వివిధ సమస్యలను గురించి, పారిశ్రామిక రంగానికి సంబంధించిన విభిన్న విషయాలను గూర్చి శాస్త్రీయమైన పద్ధతులలో చర్చలు జరుగడము, సదస్సులు, గోష్ఠులు నిర్వహించబడటము యెంతో అవసరమని ప్రత్యేకముగా చెప్పవలసిన పనిలేదు. నిజానికి మన పారిశ్రామిక సమస్యల మీద మనకొక శాస్త్రీయమైన దృక్పథము గానీ, అవగాహనగానీ యేర్పడలేదనే చెప్పవలసియున్నది. మన దేశములోని పెద్దపెద్ద పరిశ్రమలయందున్న కార్మిక సంఘాలు గూడ యింకను సమ్మె మనస్తత్వముతోనే సతమతమగుచున్నవి; యీ కార్మిక సంఘాలకు ఇప్పటివరకు ఆర్థిక దృష్టిగానీ, శాస్త్రీయ ప్రాతిపదికగానీ యేర్పడలేదు; ప్రధానముగా ఈ కారణము వలననే మన కార్మికవర్గము, కార్మిక సంఘాలు పెక్కు బలహీనతలను కలిగి యున్నవని చెప్పవలసియున్నది.

ఆధునికమైన, శాస్త్రీయమైన పద్ధతులలో సుసంఘటితమై యున్న కార్మికవర్గము జాతీయ సంపదను హెచ్చించడానికి, అధికోత్పత్తిని సాధించడానికి యెంతో తోడ్పడగలదు. న్యాయమైన, సమంజసమైన తమ కోర్కెలను విజయవంతముగా నెరవేర్చుకొనడానికి, విధులను, బాధ్యతలను సక్రమముగా నిర్వర్తించడానికి సైతము మన కార్మికులకు శాస్త్రీయమైనదృక్పథము చాల అవసరము. అందువలన పారిశ్రామిక విషయాల మీద సదస్సులు, గోష్ఠులు నిర్వహించడము చాల ప్రయోజనకరము. రెండు రోజుల క్రిందట "అధికోత్పత్తి-యాజమాన్యము" అను విషయము మీద హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుచు కార్మిక వర్గానికి ప్రాతినిధ్యము వహించుచున్న వారొకరు యజమానులకు-కార్మికులకు మధ్య పరస్పర విశ్వాసము లేకపోవడం వలననే అధికోత్పత్తి సాధ్యమగుటలేదని చెప్పినారు. యజమానులకు, కార్మికులకు మధ్య పరస్పర విశ్వాసము అత్యంతావశ్యకమైనది; ఒకరినొకరు అనుమానించుకొని ద్వేషించుకొనెడి వాతావరణములో పారిశ్రామిక శాంతికి తీవ్రముగా భంగము కలుగగలదు; అందువలన ఉత్పత్తి దెబ్బతినకతప్పదు.

కార్మికులలో విశ్వాసము, సమరస భావము కలిగించడానికి యాజమాన్యము ప్రయత్నించవలసి యుండును. కార్మికులను యజమానులు దోచుకొనుచున్నారను భావముగానీ లేక యజమానులకు కార్మికులు నష్టము కలిగించుచున్నారను అనుమానముగాని అభిలషణీయమైనది కాదు. మొన్న జరిగిన సదస్సులో పాల్గొనిన వక్తలు అభిప్రాయపడినట్లు కార్మికులు యజమానులు ఒకే ఒక ఆశయము కొరకు పరిశ్రమించుచున్న భాగస్వాములను భావం బలము కావలసి యుండును. కార్మికులకు యాజమాన్యములో ప్రాతినిధ్యము కలిగించవలెనని సూత్రపాయముగా అంగీకరింపబడినది; కాని యీ సూత్రము యిప్పటివరకు చెప్పుకొనదగినట్లుగా అమలుకాలేదు. మన దేశములో విదేశీయులు నిర్వహించుచున్న పరిశ్రమలలో కార్మికులు సంతృప్తికరముగా నున్నారని మొన్నటి సదస్సులో ఒకరు తెలిపినారు. విదేశీయులు నిర్వహించుచున్నపరిశ్రమలలోని మంచి విషయాలను, విదేశీయుల అనుభవాలను, ప్రయోజనకరమైన అక్కడిపద్ధతులను మనము అనుసరించక పోవడములో అర్థములేదు. ఈ రోజు మనకు అన్నిటికంటె ముఖ్యమయినది అధికోత్పత్తి; అందుకు అవసరమైన మార్గాలన్నిటిని అన్వేషించవలసి యుండును.

నెంబర్లతో పోలీసు కార్లు

హాంబర్గు(డాడ్), ఫిబ్రవరి 15

హాంబర్గులోని ప్రతి పోలీసు కారు టాపుమీద దాని నెంబరును పెద్ద అక్షరాలలో వేస్తున్నారు. దీనివల్ల విమానాలు, మోటార్ల ద్వారా పంపేసే పోలీసులకు అనేక ప్రయోజనాలు వుంటాయి. పూర్వము కంటే చురుకుగా సమర్థంగా, సరళతరంగా పోలీసులు తగిన చర్యలు తీసుకొనడానికి వీలు కలుగుతుంది. పెట్రోలింగ్ కార్లమీదవుండే పోలీసులు 9.0 అడుగులనుంచి కూడా ఈ నెంబర్లు చూడవచ్చు. ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు కార్లను వీధులవెంట సులభంగా తరలించే వీలు కల్గుతుంది.

(యు.పి ఎస్)

త్రిభాషాసూత్రం అమలుపట్ల శ్రీ నందా అసంతృప్తి

పవనార్ (వార్ధా), ఫిబ్ర 15

త్రిభాషాసూత్రం కొన్నిరాష్ట్రాల్లో తాను అనుకున్న స్థాయిలో అమలు పరచబడలేదని నిన్న కేంద్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

నిన్న శ్రీ నందా ఆచార్య వినోబా భావేను కలిసి మాట్లాడిన అనంతరము సిద్ధాంతరీత్యా మాత్రం అన్ని రాష్ట్రాలూ త్రిభాషాసూత్రాన్ని అమలుపరచడానికి అంగీకరించాయనీ అయితే అమలుపరచడంలో మాత్రం కొన్ని రాష్ట్రాలు ముందడుగానే ఉన్నాయనీ అన్నారు. ప్రతిజోనల్ కౌన్సిలు సమావేశములోనూ ఈ విషయాన్ని తాను ముఖ్యమంత్రులదృష్టికి తెస్తూనే ఉన్నట్లాయన ప్రస్తావించారు.

లూధియానాలో వ్యవసాయ శిక్షణ శిబిరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఇండియా అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నిర్వహించదగు భూమిక గురించి వచ్చేవారం లూధియానాలోని పంజాబు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగే శిబిరంలో చర్చిస్తారు.

మంగళవారంనాడుజరిగే ప్రారంభ సమావేశంలో ముఖ్యమంత్రి ఉపన్యాసకులలో భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం, ఇండియాలోని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్. ఏ. ఐ. డి.) మినిస్టర్-డైరెక్టర్ డా॥ జాన్ లూమస్‌పీ ప్రభృతులు ఉన్నారు. పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ డా॥ పి. యన్. తాపర్ అధ్యక్షత వహిస్తారు.

భావే-నందా చర్చలు:

"మరో రోజు చూసిచెబుతాను"

నిరశనదీక్ష విరమణకు ఆచార్యభావే త్రిసూత్ర పథకం : ముఖ్యమంత్రులందరి ఆమోదస్థితి

పవనార్ (వార్ధా), ఫిబ్ర 15

మద్రాసు రాష్ట్రంలో హిందీవ్యతిరేక ద్యమం పేరిట చెప్పుకోతగిన విధ్వంసకాండ సాత్విక కార్యక్రమాలపట్ల విచారపడి నిరశనవ్రతం ప్రారంభించిన సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావే మరొక్కరోజు మద్రాసు పరిస్థితుల్ని పరిశీలించిన తరువాతగానీ దీక్షావిరమణ విషయం నిర్ణయించనని నేడు ఒక ప్రకటన చేశారు.

గత శుక్రవారంనాడు ఆచార్య భావే నిరశనదీక్ష పూనారు. ఆచార్య భావే నిరశనదీక్షపట్ల ఆందోళనచెంది దీక్షను విరమించాల్సిందిగా కోరేందుకు కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నిన్న స్వయంగా ఆచార్య భావే ఉంటున్న పవనార్ ఆశ్రమానికి చేరారు. నిన్న సాయంత్రము, నేటిఉదయమూ శ్రీ నందాతోనూ భాషాసమస్యను గురించి విపులముగా చర్చించారు. ఈ రెండు సమావేశాలూ మొత్తంమీద గంటలసేపు సాగాయి.

మద్రాసు రాష్ట్రంలో సోమవారం నుండి విజృంభించిన హింసాత్మక శుక్రవారంనుండి చల్లారింది. విద్యార్థి చర్యాసమితి ఉద్యమాన్ని విరమించింది. శ్రీ భావే నిరశన దీక్షను విరమించాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ శాస్త్రి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం విజ్ఞప్తులు చేశారు. నేటి ఉదయం ఆచార్య భావే కేంద్రహోంమంత్రి శ్రీ నందాతో ముచ్చటిస్తూ తాను రేపు ఉదయం వార్తాప్రసారాల్ని విని పత్రికల్ని చూసిన పిమ్మట మద్రాసు రాష్ట్రంలో నిజంగా ప్రశాంతస్థితి నెలకొన్నట్లు నమ్మిక కుదిరితే నిరశనదీక్ష విరమిస్తానని తెలియజేశారు.

శ్రీ నందా నిన్న ఇక్కడికి వచ్చినప్పటినుండి విశ్రాంతి లేకుండానే గడిపారు రాత్రి కూడా ఆయన నిద్రపోలేదు, ప్రధానితోను, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతోను, కాంగ్రెసు అధ్యక్షునితోను ట్రంక్ టెలిఫోన్‌లపైనే మాట్లాడుతూ గడిపారు. ఒకొక్కప్పుడాయన వైర్లెస్ ద్వారాకూడా చర్చలు జరిపారు.

భాషా సమస్యపై ఆచార్య భావే ప్రతిపాదించిన త్రిభాషా సూత్రానికి అందరు ముఖ్యమంత్రుల ఆమోదాన్ని తాను సాధించగలిగానని శ్రీ నందా నేటిఉదయం ప్రకటించారు. శాసనీయ విషయం ఆచార్య భావేకు తెలిపానని కూడా ఆయనచెప్పారు. ముఖ్యమంత్రులతో త్రిభాషా సూత్రానికి తమ ఆమోదాన్ని తంతి ద్వారా ఈరోజు శ్రీ భావేకు పంపుతారని కూడా శ్రీ నందా అన్నారు.

భావే సూత్రం

భాషాసమస్యకు ఆచార్య భావే సూత్రం వివరాలు ఇవి:

(1) భాషా సమస్యా పరిష్కారానికి హింసా విధానం అనుసరించబడరాదు. (2) హిందీయేతర ప్రజలపై హిందీని రుద్దరాదు. (3) హిందీ ప్రజలపై ఇంగ్లీషును రుద్దరాదు.

ఆచార్యభావే నిరశనదీక్షను విరమింపజేయవలసిందిగా కోరుతూ ప్రధాని శ్రీ శాస్త్రి పంపగా శ్రీ నందా నిన్న పవనార్ ఆశ్రమానికి విచ్చేశారు.

ముఖ్యమంత్రులందరి అంగీకారం కూడా ఆచార్యభావేకు నేడు శ్రీ నందా తెలియజేశారు. పరిస్థితిని పరిశీలించడానికి మరికొంత వ్యవధి పట్టవలిసినదని శ్రీ భావే అన్నారు. మరోరోజు చూసిఅయినా దీక్ష విరమించే సూచన నేడు తెలిసిందని శ్రీ నందా పేర్కొన్నారు.

నిన్నటి ప్రశాంతస్థితి

నాల్గుదక్షిణాది రాష్ట్రాలలోను పశ్చిమ బెంగాల్‌లోను కూడా నిన్న ఒక్క సంఘటన కూడా జరుగలేదనీ పరిస్థితి ప్రశాంతంగా ఉందనీ శ్రీ నందా నేడు ఆచార్య భావేకు తెలిపారు. వెనువెంటనే దీక్ష విరమించాల్సినదిగా ఆయన కోరారు. అయినా తాను మరికొంత పరిశీలించిగాని ఎట్టి నిర్ణయమూ గయికొనలేనని తెలుపడము తప్ప ఆచార్యభావే దీక్షా విరమణకు వెంటనే అంగీకరించ లేదు.

శ్రీ నందాతో ముచ్చటిస్తూ ఆచార్య భావే నిరశనదీక్షతోను, వారు తోను మంతనాలు ప్రారంభించినందుకు ప్రధానిని హోంమంత్రిని అభినందించారు ఆహారసమస్య యింకా పరిష్కరించబడనందుకు ఆచార్యభావే తన విచారాన్ని శ్రీ నందాకు వ్యక్తపరిచారు.

నిన్న కోయంబుత్తూరులో శ్రీ సి. సుబ్రహ్మణ్యం మద్రాసు రాష్ట్రంలో సాగిన అల్లర్లను నిరసిస్తూ శాంతిని ప్రకటనను నేటి పత్రికల్లో చూసి శ్రీ నందా "మంచిదే" నని అన్నారు.

అప్రకటనను శ్రీ నందా ఆచార్య భావేకు కూడా చూపించారు.

తిరుత్తని సంఘటన

నేటి ఉదయం పత్రికల్ని శ్రీ నందా తిరుగవేస్తుండగా తిరుత్తనిలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ పూర్తికుల ఇటివల ఒకగుడి ధ్వంసం చేసినట్లు వర్తమానం అందినట్టు వార్త కనిపించింది. ఆ వార్తనుకూడా శ్రీ నందా ఆచార్య వినోబాభావేకు చూపించారు. తరువాత తనతోపాటు వచ్చిన హోంశాఖ అధికారికి ఆ పత్రిక "ఇచ్చి ఉంచండి. ఇదిమనకు పనికివస్తుంది" అన్నారు

'హోంమంత్రి' శ్రీ నందా పవనార్ ఆశ్రమం విడిచివెళ్తున్నప్పుడు ఆచార్య భావే నేటిఉదయం ఆలిండియా రేడియో వారా ప్రసారాన్ని పేర్కొని మద్రాసురాష్ట్రంలో ఒక హింసాత్మక సంఘటన జరిగినట్లు ప్రస్తావించారు తాను పవనయాత్రలో దేశములో అనేక ప్రాంతాలు తిరిగినానని ఎక్కడ చూసిన ప్రజలు మాట్లాడేభాషమాత్ర ఇంగ్లీషుకాదనీ కూడా ఆచార్యభావే హోంమంత్రితో అన్నారు.

ఆహార సమస్య

భాషా సమస్యయే కాకుండా ఆచార్య భావే నేడు హోంమంత్రి శ్రీ నందాతో ఆహార సమస్యకూడా చర్చించారు. మిన్నుటుతున్న ధరల్ని గురించి కూడా ఆయన ప్రస్తావించారు వ్యవసాయోత్పత్తుల్ని పెంచడం పట్ల శ్రద్ధ చూపించాల్సిదిగా తాను కొన్నిసంవత్సరాల క్రితమే ప్లానింగ్ కమిషన్‌ను అర్థించిన విషయం ఆచార్యభావే తిరిగి నేడు గుర్తుకు తెచ్చారు.

అందుకు హోంమంత్రిని శ్రీ నందా హామీఇస్తూ ఇకపై వ్యవసాయానికే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు. దేశసంపత్తిని వినియోగించడములో తొలిప్రాధాన్యం వ్యవసాయానికే ఉండగలదన్నారు. దేశం అతిక్లిష్ట స్థితిలో ఉంది. సరైన పంపిణీ వ్యవస్థ లేనందువలనే దేశం ఈ వాడున్నత ఆహార తీవ్రతను యెదుర్కొనవలసి వస్తున్నది. కొనుగోలుదార్లు! ఉత్పత్తిదార్లు, వర్తకులు, ప్రభుత్వం మధ్య సంతృప్తికరమయిన సంప్రదింపులు జరపబడలేదనికూడా శ్రీ నందా అన్నారు. ఆహారరంగంలో కనీస కంట్రోళ్లు ఉండాలని తాను భావిస్తున్నానని శ్రీ నందా అన్నారు ఈయేడాది ఉత్పత్తి పరిస్థితి బాగుపడనందున మేలుగా ఉండవచ్చునని శ్రీ నందా ఆచార్యభావేతో అన్నారు.

అరుగోలను పద్ద ట్రాక్టర్ ప్రమాదం

ముగ్గురి మృతి

విజయవాడ, ఫిబ్రవరి 15

పదిహేనుమంది కార్మికులను కొంపోతున్న ఒక ట్రాక్టరు తలక్రిందులయిన ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు. చనిపోయిన వారిలో ఇరువురు స్త్రీలున్నారు.

ఈ ప్రమాదం నిన్న కృష్ణాజిల్లాలో విజయవాడకు 32 మైళ్ళ దూరాన గల అరుగోలను గ్రామం వద్ద సంభవించింది.

గాయపడిన కొందరిని గుడివాడ ఆసుపత్రిలో చికిత్సకు చేర్చినారు. మరికొందరిని ఏలూరు ఆసుపత్రిలో చేర్చారు.

షాపు గుమాస్తాలకు పండుగ సెలవులు

గుమాస్తాల సంఘ కన్వెన్షన్ తీర్మానాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 15.

ఆంధ్రప్రదేశ్ షాపు గుమాస్తాల కన్వెన్షన్ శాసనసభాముందు గల దుకాణాలు వ్యాపార సంస్థల నియంత్రణ చట్టమును ఆహ్వానించినది.

శ్రీ కె. కోదండ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పది తీర్మానాలు ఆమోదింపబడినవి. షాపు గుమాస్తాల సంఘంలోగుమాస్తాలందరినిసభ్యులుగా చేర్చి సంస్థను బలపరచాలని ఒక తీర్మానంలో కోరబడినది. ఇప్పుడు దుకాణాలు వ్యాపార సంస్థల చట్టం పరిధికి వచ్చే పరిణామములకు పైగా కల షాపుగుమాస్తాల ఉద్యోగ పరిస్థితుల అభివృద్ధి పరచడానికయి ప్రభుత్వం కనీసవేతన చట్టాన్ని వీరికి వర్తింపచేయాలని మరొక తీర్మానంలో కోరబడినది. మరొక తీర్మానంలో రాష్ట్ర కార్మిక శాఖ రమ్‌జాన్ సంక్రాంతి పండుగ శివరాత్రి దుల్ హిజ్జ గాంధీ జయంతి మేడే, రాఖీ పూర్ణిమ, గణేష్ చౌతి, మహాలయఅమావాస్య, గాంధీజయంతి దసరా, శ్రీరామనవమి పండుగ సెలవులుగా ప్రకటించాలని కోరినది.

ఎల్లారెడ్డి తాలూకా కాంగ్రెసు రాజకీయ మహాసభ

మార్చిలో జరుపడానికి సన్నాహాలు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 15

ఎల్లారెడ్డి తాలూకా కాంగ్రెసు కార్యాలయమున తాలూకా కార్యవర్గ సమావేశము జరిగి తాలూకా కాంగ్రెసు రాజకీయ మహాసభ మార్చి మాసములో జరుపుటకై స్వాగత సంఘం ఏర్పాటుచేయబడింది.

అధ్యక్షులు: ఎస్. లక్ష్మాగౌడ్, ఉపాధ్యక్షులు: నర్సింహారావు దేశ్‌పాండ్యా, కార్యదర్శి: అక్కలవీరయ్య: సహాయ కార్యదర్శి: మహ్మద్ అసలంగారు, కోశాధికారి: ముస్తాం వెంకట్ రామయ్య.

సభ్యులు: గోకా భద్రయ్యగుప్తా (ఎల్లారెడ్డి మండల్ కాంగ్రెసు సెక్రెటరీ), మరుమళ్ళ విశ్వనాథము (ఎల్లారెడ్డి పర్యటకసంఘము అధ్యక్షులు), నాగభూషణమురావు (ఎల్లారెడ్డి మండల్ కాంగ్రెసు అధ్యక్షులు), ముగటి రావు (గాంధారి మండల్ కాంగ్రెసు సెక్రెటరీ), సత్తిరాంరెడ్డి (ఎల్లారెడ్డి తాలూకా కాంగ్రెసుసెక్రెటరీ), అనంతరావు (బిగమ్‌పేట్).

ఢిల్లీలో సాదిఖ్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కాశ్మీర్ ప్రధాని జి. ఎం. సాదిక్ నిన్నసాయంత్రం ప్రధాని శ్రీ లాల్ బహాదర్ శాస్త్రిని కలిశాడు. అతడు హోంమంత్రి శ్రీ జి. నందాను కూడా అంతకుపూర్వం కలిసి మాట్లాడాడు.

ప్రాణరక్షణ ప్రయోగాలు

సామాన్యులకి సలహాలు

హాంబర్గు, ఫిబ్రవరి 15

పశ్చిమ జర్మనీలో ఒక సుప్రసిద్ధ వైద్య పత్రికలో ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ బెర్న్‌హార్డ్ హోల్షెర్ వ్యాసాన్ని ప్రచురిస్తూ, గుండె జబ్బుతో చనిపోయేవారిని కాపాడేందుకు శీఘ్ర వైద్యులే కాకుండా సామాన్యులు కూడా తెలుసుకొనవలసిన కొన్ని అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా గత కొంతకాలంగా గుండె ఆగి చనిపోయినవారి ఉదంతాలు ఎక్కువగా వుంటున్నాయి. అనుకోకుండా సంభవించే యీ ఆపద ఎలాంటి యువతీ, యువకులకైనా ముప్పు కలిగించవచ్చును. ఈక్షణంలో కావుండి మరుక్షణంలో ప్రాణాన్ని కోల్పోవటం గమనించదగ్గదే. ఇలాంటి స్థితిని నివారించవలసిన అవసరత ఎంతైనా వున్నది.

గుండెకొట్టుకోవటం అకస్మాత్తుగా ఆగటం, రక్తప్రసారం నిలిచిపోవటం లాంటివి ఆకస్మిక మరణానికిచిహ్నాలు. దీన్ని నిరోధించటానికి రెండు రకాల మార్గాలను అవలంబించవచ్చును. మొదటి కృత్రిమ ఉచ్ఛ్వాస నిశ్వాసాల ప్రసారం. రెండవది గుండెను మర్దనం చేయటం, బాగా కదిలించటం. చనిపోయిన వ్యక్తికి నోట్లోనుంచి గాలిని లోపలికి పంపాలి. ఇతరత్రా ప్రాణవాయువు లభించేవరకైనా ఈ గాలిని లోపలికి పంపుతూవుండాలి. రెండు చేతులు వీపుమీదనుంచి గుండెప్రాంతాన్ని బాగా కదిలించాలి. ప్రతి నిమిషానికి 60 నుంచి 80 సార్లు కదిలించాలి. ఇలా కదిలించడంవల్ల రక్తప్రసరణ ఆరంభమయి చురుకుగా కొనసాగుతుంది.

రెండు పనులూ ఒకే కాలమందు జరిగితేనే ఆ మనిషిని ఆదుకోవటం జరుగుతుంది. ఒకే వ్యక్తి ఈ రెండు పనులూ చేస్తే ఇంకా శ్రేష్ఠం. గుండెకొట్టుకోవటం ఆరంభించిన తరువాత కూడా గుండె ప్రాంతాన్ని కదిలిస్తూ ఉండాలి.

ఈ పద్ధతులను అనుసరించడంతో గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నో చక్కని విధులు సాధించబడ్డాయి.

(యు. పి. ఎస్.)

స్వార్థ శక్తులవలలో పడరాదు

శ్రీ వి. వి. రాజు సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 15

దేశంలో అరాజక పరిస్థితుల సృష్టించవలసినకొన్ని రాజకీయపార్టీలు అసాంఘిక శక్తులకు ఎర కాకారనిప్రజలకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. రాజు నిన్న సలహా ఇచ్చారు.

భాషా సమస్యపై మద్రాస్ రాష్ట్రములో గుండా చర్యలకు కొందరుదిగడాన్ని శ్రీ రాజు ప్రస్తావించి పై విధముగా కోరారు. ద్రవిడమున్నేట్రి కజగం మరియు కమ్యూనిస్టులే ఈ అల్లరులకు కారణమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏవో కొన్నిచోట్ల మినహా భాషా సమస్యపై ఎట్టిగోలలు జరుగనందుకు సంతోషాన్ని వ్యక్తంచేశారు. భాషా ప్రాతిపదికపై భారత దేశములో రాష్ట్రాలు ఏర్పడినవని ప్రాంతీయ భాషలు రాష్ట్రాల అధికార భాషలుగా ఉటాయని హిందీ జాతీయభాషగా ఉండగలదని శ్రీ రాజు సూచించారు.

ఎక్స్‌లిసియర్ హైస్కూలు వార్షికోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 15

వి. వి. ఎక్స్‌లిసియర్ హైస్కూలు వార్షిక బహుమతుల ప్రదాన కార్యక్రమం వి. వి. ప్రాథమిక స్కూలు ఆవరణలో ఈనెల 11వ తేదీన జరిగినది. రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించి బహుమతుల పంచారు. రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ ప్రధాన అతిథిని ఆహ్వానించారు; హెడ్మాస్టర్ శ్రీ ఎ. ఎస్. ఎన్. ఆచార్యులు ఎం.ఎ. బి. ఎడ్ వార్షిక నివేదికను చదివారు. విద్యార్థి సంఘ కార్యదర్శి తమ సంఘ కార్యక్రమాలపాలనివేదించారు. విద్యార్థి సంఘ అధ్యక్షుని కృతజ్ఞతతో సమావేశం ముగిసింది.

బీదలకు అన్నదానం

హైదరాబాదు, ఫిబ్ర 15

సంక్రాంతి పండుగ సందర్భంలో భారతసేవసమాజము దేశములో శాంతి నెలకొల్పుటకై భగవంతుని ప్రార్థిస్తూ నెలరెండవ పాటు ప్రభాతఫేరీ నిర్వహించినారు. కొంత బియ్యము కూడా వసూలు చేయబడినవి గత 14వ తేదిన ఆ పదార్థములతో బీదలకు అన్నదానము చేయబడినది. ఈ కార్యక్రమమునకు శ్రీ హెచ్. వర్సోజీ ఆధ్వర్యం వహించారు.

వేమూరు నియోజకవర్గంలో ఉప ఎన్నిక

హైదరాబాదు, ఫిబ్ర 15

శ్రీ కె. చంద్రమౌళిగారు రాష్ట్ర విధానసభకు జనవరి 16 నుండి రాజీనామా ఇచ్చిన కారణంగా వేమూరు అసెంబ్లీ నియోజనవర్గంలో ఉప ఎన్నికలు జరుగబోతున్నాయి.

ఇంతకుపూర్వమే రెండు ఉప ఎన్నికలు ఒకటి అమలాపురంలోను, రెండవది ధోన్‌లోను జరిగాయి.

నాగవిప్లవ కారులకు పాక్ ఆయుధాలు

నాగరాష్ట్రంలో పర్యటించివచ్చిన పార్లమెంటరీ ప్రతినిధివర్గసభ్యుని వివరణ

ఢిల్లీ, ఫిబ్రవరి 15

నేలాది నాగవిప్లవకారులకు పాకిస్థాన్ నుండి ఆయుధాలు సప్లయి అవుతున్నట్లు అవగతమైనట్లు పార్లమెంటు సభ్యుడు శ్రీ అన్సర్ హర్వానీ నేడు వెల్లడించారు.

ఇటీవల నాగరాష్ట్రంలోపర్యటించి వచ్చిన పార్లమెంటరీ ప్రతినిధివర్గంలో శ్రీఅన్సర్ హర్వానీ ఒకరు.

పాకిస్థాన్ నుండి సప్లయిచేయబడిన ఆయుధాల్ని కేవట్టి తిరుగుతున్న నాగ విప్లవకారుల్ని తాను స్వయముగా చూశానని కూడా అన్సర్ హర్వానీ పేర్కొన్నారు. నాగరాష్ట్ర విప్లవ ప్రభుత్వానికి పాకిస్థాన్ నాయకులతో పాలకులతో సన్నిహిత సంబంధంఉన్నదనీ నాగవిప్లవకారుల్ని సుశిక్షితుల్నిగా తయారుచేయడానికి పాకిస్థాన్ ఉన్నత సైనికాధికారులు ఉపయోగపడుతున్నారని కూడా ఆయన వివరించారు.

నాగరాష్ట్రములో యుద్ధవిరమణ జరిగిన తర్వాత శిక్షణపొందడానికే 1700 మంది నాగ విప్లవకారులు పాకిస్థాన్‌కు వెళ్ళినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చినట్లు శ్రీ హర్వానీ అన్నారు.

హిందీని బలవంతంగా రుద్దమని ప్రభుత్వం నచ్చచెప్పలేదు

కమ్యూనిస్టు నాయకుడు డాంగే ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి

కామరాజ్ ప్రభృతుల ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, ఫిబ్ర 15

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, కేంద్ర మంత్రులు శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, డి. సంజీవయ్య, ఓ. వి. అళగేశన్‌లు ఈ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీకి బైలు దేరివెళ్ళారు.

.....

ప్రకటన

సమస్తజనులకు తెలియచేయునదేమనగా చల్లా సాయప్ప సాకిన్ కాందూరు మౌజే అంకారంగారు ఇలా ప్రకటిస్తున్నారు :-

నా కుమారుడు చల్లా నర్సిములు ఇంతకుముందు బాకీలు చేసి నాపైన మీద డిగ్రీలు తెచ్చినందున అప్పటినుండి అతనిని వేరుచేసినాను. వ్యాపారస్తులు ఇతరులు ఎవరైనా ఇతనికి ఎట్టి అప్పు ఇచ్చినా నా బాధ్యత లేదు. ఈతనికి నా ఆస్తిపై ఎట్టి హక్కులేదు. నా ఆస్తికి నా మనుమడు వారసుడు కాగలడు.

ప్రపంచశాంతి పరిపోషణలో అలీన దేశాల పాత్ర

ఫిన్లాండు భారత అధ్యక్షుల వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

ప్రపంచశాంతికి ఏకప్రపంచ సమాజ నిర్మాణానికి తటస్థరాజ్యాలు ప్రధానముగా తోడ్పడగలవని ఫిన్లాండ్ అధ్యక్షులు మరియు ప్రెసిడెంటు రాధాకృష్ణన్ అభిప్రాయపడినారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గౌరవార్థం ఫిన్లాండు అధ్యక్షులు డా॥ కెక్కొనెన్ విందుఇస్తూ ప్రపంచశాంతి పరిపోషణ ఆవశ్యకతకలదన్నారు. తాటస్థ్యం అలీనవిధానమంటే అంతర్జాతీయరంగంనుండి ఉపసంహరించుకొనడంకాదని పరస్పర సహకారము అవశ్యకమని వివరించారు.

డా॥ రాధాకృష్ణన్ అలీనవిధానమంటే ఎట్టి సైనికకూటాలలోచేరక ప్రపంచ సమాజ నిర్మాణానికితోడ్పడుటమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండర్ నోటీసు - సవరణ

సెట్ విస్తరణ పథకం "బి" రామగుండం పవర్ స్టేషన్‌కు టర్బో-ఆల్టర్నేటర్ మరియు టర్బయిన్ హౌస్, హీటర్ రేకు ఫౌండేషన్, సూపర్ స్ట్రక్చర్ నిర్మాణమునకు టెండర్లు స్వీకరించే ఆఖరు తేది ఇదివరలో ప్రకటించియున్న దానిని 7-4-1965 మధ్యాహ్నం 15-00 గం. వరకు పొడిగించి అట్టి టెండర్ల ఆదేశాలు సా॥ 16-00 గం. తెరువబడును. టెండర్ డాక్యుమెంట్లు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయమునుండి 9-3-65 నుండి పొందవచ్చును. ఇతర వివరములన్నియు ఇదివరలో తెల్పిన ప్రకారమే గలవు. ఈ సందర్భంలో ఏవయిన ఇతర వివరములు కోరేయెడల అట్టివి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/రామగుండం, డిజైన్స్ మింట్ కాంపౌండ్, బైరతాబాద్, హైదరాబాద్-22. ఆంధ్ర నుండి పొందవచ్చును.

(సం.) కె. వి. శ్రీనివాసరావు,
చీఫ్ ఇంజినీర్/సివిల్/
విద్యుత్‌శాఖ.

టెలిఫోన్: 82786
82098
గ్రామ్స్: హైదాబిల్స్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండర్ నోటీసు 6/64

(1) ఇందులో జతపరుచబడిన పట్టికలోని పనులకు తి॥ 10-3-65 సాయంత్రం 3-00 గం. (భారత కాలమానం ప్రకారము) లకు, లంప్సం కంట్రాక్టు పద్ధతిమీద సీలువేసిన టెండర్లు, చీఫ్ యింజినీరు వారి కార్యాలయము (బేగంపేట హైదరాబాదు) చీఫ్ యింజినీరు వారిచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తీసికొనబడి, అదేరోజు సాయంత్రం గం॥ 3-30 లకు తెరువబడును.

(2) అవసరముగా వచ్చిన టెండర్లుగాని, లేదా ప్రథమ ధరావతు చలానులు జతపరుచక వచ్చిన టెండర్లుగాని అంగీకరించబడవు. ప్రథమ ధరావతు సొమ్మును, ప్రభుత్వ ఖజానాలోగాని, లేదా స్టేట్ బ్యాంకులోగాని నగదుగా జమకట్టి సదరు మొత్తమునకు చలానా టెండరుతోబాటు పంపుకొనవలసియున్నది. ప్రథమ ధరావతుసొమ్ము చలానా రూపములోతప్ప, ఇన్సూరెన్సు సెక్యూరిటీ బాండ్ల రూపములోగాని, మరి యే యితర రూపములలోగాని అంగీకరింపబడదు.

(3) టెండరుదారులు వారి రేట్లను అక్షరములలోనూ, అంకెలలోనూ వ్రాయవలసి యున్నది మరియు ప్రతియొక్క అయిటమునకు మొత్తమును కూడ చూపవలసి యున్నది.

(4) టెండరుతోబాటు ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జతపరచవలెను.

(5) ఈ పనులకు సంబంధించిన, టెండరు ఫారములు, జాబితాలు, వివరములు మరియు సమూనా పటములను, టెండరు పెట్టగోరు వారికి తి. 22-2-65 నుండి 8-3-65 వరకు చీఫ్ యింజినీరు హైవేసు కార్యాలయం నుండి, బేగంపేట పనిచేయువేళలలో, ఒక్కొక్క పనికెదురుగా చూపబడిన మొత్తమును ఆయా ఎగ్జిక్యూటివ్ యింజినీరుగారిపేర "U. Remittences P. W. D remittences III other remittences-items adjustable towards cost of tender schedule in favour of the executive engineer PWD R & B concerned" పెండ్లువకు గవర్నమెంటు ఖజానాలోగాని, స్టేటు బ్యాంకులోగాని చెల్లించి సదరు మొత్తమునకు చలాన్‌ను దరఖాస్తుతో జతపరచి పంపుకొనిన పొందవచ్చును. సదరు టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

(6) ఏ ఒక్క టెండరుగాని, అన్ని టెండర్లుగాని, ఏ కారణములు చూపకయే నిరాకరించు హక్కును చీఫ్ ఇంజినీరు (హైవేసు) కలిగియుండును.

(7) టెండరుదారుడు డిపార్టుమెంటు డిజైనుకుగాని లేదా వారి స్వంత డిజైనుకుగానీ, టెండర్లు పంపుకోవచ్చును. వారి వారి స్వంత డిజైనుకు టెండర్లు పెట్టుటకు కావలసిన నిర్మాణ వివరణములు, టెండరు ఫారములతో బాటు టెండరుదారులకు సరఫరా చేయబడును.

అనుబంధ పట్టిక

వరుస నెంబరు	పని వివరము	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పేర్లు, రాష్ట్రము, జిల్లా రోడ్లు	టెండరు ఫారములు ఖరీదు. అమ్మకపు సమయపు తేదీలు	కంట్రాక్టు పద్ధతి	పథకపు అంచనా విలువ	కాలపరిమితి
1.	జగత్యాల-పిర్కెట్ రోడ్డు మైలు 31/2 లో పెద్ద వాగుపై వంతెన నిర్మాణము మరియు అప్రోచి రోడ్డుల నిర్మాణంచేయుట. (నిజామాబాదు జిల్లా)	నిజామాబాదు	(50-00+ 1-00 S.T)	లమ్ సమ్	రు. 26950/-	ఒక సం॥ రం
2.	హైదరాబాదు - హనుమకొండ రోడ్డులో మైలు 89/8 ధ్వంసము కాబడిన కాజ్‌వేకి బదులు హైలెవెల్ వంతెన నిర్మాణము చేయుట (నల్లగొండజిల్లా)	నల్లగొండ	(80-00+ 0-60 ST)		8750/-	9 నెలలు

(సం) కె. వెంకటనారాయణ్
చీఫ్ ఇంజినీర్ (హైవేస్) తరపున
హైదరాబాద్ (ఆం. ప్ర)

ప్రకృతిరమణీయతతో తొణికిసలాడే

ఫిన్లాండు

ఫిన్లాండుదేశంలో అడవులు విస్తారముగా వుండుటవలన, దానిని 'ఆకుపచ్చ బంగారుభూమి' అని అంటారు అలాగే ఈ దేశంలో ఎక్కడచూచినా సరస్సులు వుండుటమూలముగా 'దానిని, 'సరస్సులరాజ్యం' అనికూడ పిలుస్తారు. ఈ విధంగా సరసులకోను, అడవులతోను నిండివున్న ఫిన్లాండు దేశం ప్రకృతి రమణీయతతో తొణికిసలాడుతూ వుంటుంది. దేశపు విస్తీర్ణములో దాదాపు 10శాతం 60,000 సరస్సులతోను వాటికి సంబంధించిన నదులతోను ఆక్రమించబడివున్నది అటవీసంపదను అంచనావేసినపుడు యూరపుదేశాలలో ఫిన్లాండుదే అగ్రస్థానమని చెప్పకతప్పదు.

శీతోష్ణస్థితి

ఫిన్లాండుదేశం 60 70 డిగ్రీల అక్షాంశరేఖలమధ్య నున్నది. ఇదే అక్షాంశరేఖలమధ్యననే సైబీరియా అలాస్కా, గ్రీన్‌లాండు దక్షిణభాగమూ వున్నాయి, అయినా ఫిన్లాండులోని శీతోష్ణ స్థితిగతులకు, ఈ దేశాల శీతోష్ణ పరిస్థితికి తేడావుంది. ఈ దేశాలలోకంటే ఫిన్లాండుదేశంలో 6డిగ్రీల సెంటిగ్రేడు ఉష్ణోగ్రత హెచ్చుగా ఉంటుంది. అదృష్టవశాత్తు ఫిన్లాండులోని వీరు నివసిస్తూ కలిగిస్తుంది. అయా ప్రాంతాలలో శీతోష్ణ స్థితిగతులు ఒకేమాదిరిగా లేకపోయినప్పటికీ ఒక ప్రాంతానికీ, మరొకప్రాంతానికి అంత గణనీయమైన భేద లేదనే చెప్పాలి. మరొక విశేష అట్లాంటిక్ గుండా ప్రవహించే వేడి నీరు-"గల్ స్ట్రీమ్"-వలన దేశ మంతటా వెచ్చగానుంటుంది. ముఖ్యంగా ఉత్తర ఫిన్లాండులో యీ వేడి నీటి ప్రవాహం మూలముగా సంవత్సర సరాసరి ఉష్ణోగ్రత హెచ్చుగానే ఉంటుంది.

ఫిన్లాండుదేశం ఉత్తరం నుండి దక్షిణంగా సన్నటి పిలికవలె వుంటుంది. అందువేత ఉష్ణోగ్రతలలో తారతమ్యాలు ఎక్కువగా నుండుటకు అవకాశమున్నది, దక్షిణ ఫిన్లాండు ప్రాంతంలో సరాసరి సంవత్సరం ఉష్ణోగ్రత +50 డిగ్రీల సెంటిగ్రేడు వుండగా, ఉత్తర ఫిన్లాండునందు దాదాపు-20 డిగ్రీల సెంటిగ్రేడు వుంటుంది. శీతాకాలంలో దక్షిణఫిన్లాండులో అత్యల్ప ఉష్ణోగ్రత-24 డిగ్రీల నుండి-38 సెంటిగ్రేడు మధ్య వుండగా, ఉత్తర ఫిన్లాండులో--50 డిగ్రీల సెంటిగ్రేడు వుంటుంది. రాత్రింబవళ్ళ విషయములో కూడా ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు విచిత్రమైన తేడాలున్నాయి. దక్షిణ ఫిన్లాండులో కటుశీతకాలంలో కూడా పగలు 6 గంటల మేరకు వుంటుంది. ఇక ఉత్తర ప్రాంతంలో కటుశీతకాలంలో ఎలాంటి మార్పులేకుండా 51 రోజులపాటు 'రాత్రి' గానే గడిచిపోతుంది. అయితే వేసవిలో మాత్రం ఈ ప్రాంతంలో ఎడ్డడలేని సూర్యుడు ఆ శీతకాలంలోని చీటినతటిని మింగివేసినట్లుగా కనబడతాడు. వైచెచ్చు వేసవిలో ఇరవై విరామమేమీలేకుండా సూర్యుడు 78 రోజుల పాటు అలాగే ఆకాశంలోకనిపిస్తాడు. ప్రతి 24 గంటల కొకసారి సూర్యుడు దయించుట, సూర్యుడు అస్తమించుట అనేది మనం చూడలేము.

రకరకాల ప్రకృతి దృశ్యాలు

ఫిన్లాండు గ్రామీణ ప్రాంతము యావత్తూ ఒకే మాదిరిగా కన్పించదు. విశాలమైన వ్యవసాయ భూములొక ప్రక్కనవుంటే మరొక ప్రక్క శతాబ్దానుండి పెరిగే మహా వృక్షాలతో నిండివున్న అటవీప్రాంతాలుఉన్నాయి వాయవ్యభాగాన కొస్తావంటి వందలాది చిరుద్వీపములు వున్నాయి. 'అలండ్' గ్రూపు దీవులను గురించి యిక్కడ ఉదహరించవచ్చు. యిచట దాదాపు 6,500 దీవులున్నాయి.

ఫిన్లాండు దేశంలోకి పోయినపుడు మనకు ఒక సరస్సువెంట మరొకటి కనిపిస్తాయి. ఇవి ఒకటి అరకాదు-వందలు, వేలు సరస్సులు ఇక యీ సరస్సులలోకి నీటిని తెచ్చే ఏరులు, సెలయేరులు వగైరా అడుగడుగునా మనకు అడ్డువస్తాయి.

ఇక తూర్పునకు ప్రయాణంచేస్తే నీలికొండలు, బురదభూములు మనకు కానవస్తాయి. వసంత ఋతువులో యిచట కొంగలను వందలాది చూడగలము.

ఇక ఉత్తర ప్రాంతాలలో సాల్‌లాప్‌లాండ్ ముక్కోణాకారపుపెట్టు ముమ్మరంగా పెరుగుతూవున్న ప్రదేశాలను మనం చూడగలుగుతాము అలా వుత్తరానికింకా ప్రయాణంచేస్తే మనకు అంతూ పొంతూలేని సువిశాలమైన బురద భూములు కానవస్తాయి. ఆ తర్వాత లోతగు అగాధాలున్న ప్రదేశము. అందు పలుచగా పెరుగుతున్న మొక్కలు రంగు రంగుల పూలతో కనిపిస్తాయి.

ఫిన్నిష్ ప్రజ

ఫిన్నో - ఉగ్రిక్ భాషకు చెందిన ఒక చిన్న జాతి ఫిన్నిష్ జాతి. దాదాపు 200 లక్షలమందివరకూ వుంటారు. ఈ భాషను మాట్లాడే ప్రజలలో అధికభాగం సోవియట్ దేశపు సరిహద్దు ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఎస్తోనియనులు, హంగేరియనులు, ఫిన్నిష్ ప్రజ మాత్రమే అధునాతన వేదనవనానాగరికతా పద్ధతులనవల బిచి జీవిస్తున్నారు.

అసలు ఫిన్నో - ఉగ్రిక్ భాషకు చెందిన ప్రజలు, దాదాపు 4 నాలుగు లేక అయిదు వేల సంవత్సరాలకు పూర్వం వోల్గా నదీ తీరంలో నివసించేవారట! అతర్వాత అక్కడనుండి కొన్ని కుటుంబాలు బాల్టిక్ చుట్టూ వచ్చి చేరాయి. అందుండి మరికొన్ని కుటుంబాలు విడిపోయి యిప్పటిఫిన్లాండులో స్థిరపడిపోయాయి. అనేక పురాతన త్రవ్వకాలలోనూ, పాతజానపద కళారూపాల నుండి పురాతన ఫిన్నిష్ ప్రజ సంస్కృతి ఏమిటోమనం తెలుసుకోవచ్చు! 500 సంవత్సరప్రాంతంలో వ్రాయబడినటువంటి కొన్ని గేయాలు కూడా ఉన్నాయంటే యీ జాతి సంస్కృతి ఎంత పురాతనమైందీ తెలుసుకోవచ్చు!

ఈ పద్యాలను 19వ శతాబ్దములోనే సేకరించుట జరిగింది. తూర్పు ఫిన్లాండు ప్రాంతాలలో పల్లెవాసులు పాడుకుంటూ వున్న పదాలను ఎలియాస్ లోన్‌రాట్ అనేమహాశయుడు ఎంతో కష్టించి - సేకరించ కలిగాడు. ఇవన్నీ కూడా "కలివాలా" అనేగ్రంథంగా ప్రచురింపబడ్డాయి. భారతీయులకు 'మహాభారతం'వలె యీ గ్రంథం ఫిన్నిష్ ప్రజలకు ఈ గ్రంథం వొక మహాకావ్యము. కొన్నికొన్ని పాత్రలగురించి ఈ గ్రంథములో సుదీర్ఘంగా వివులీకరించబడింది. వీరిలో 'వైనామోయెనెన్' అనే సోదె చెప్పు వ్యక్తి కథానాయకుడు. ఇతడు పురాతన ఫిన్నిషు పుక్కిటి పురాణాలలో వొక అలచరముగా పరిగణింపబడ్డాడు. 'వైనామోయెనెన్' ఫక్కీని చెప్పిన గేయాలలో ఒకటి 'ప్రపంచ పుట్టుక'ను గురించి వివరింపబడింది: ఒకజాతు"వైనామోయెనెన్' ఒడిలో పెట్టిన గుడ్డునుండి యీ ప్రపంచం యావత్తూ పుట్టుకొని వచ్చినట్లు అందులో వివరించబడింది.మరొక పద్యంలో- వైనామోయెనెన్ ఒక మంత్రపు పడవను తయారు చేస్తాడు. చనిపోయిన అనేటిరో విపునెన్ సోదె చెప్పిన పుడా మంత్రపు మాటలను నేర్చుకొని, వాటితో పడవల నడిపినట్లు వర్ణించబడింది. కలివాలాలో కానవచ్చే మరొకపాత్ర 'ఇల్మారినెన్' ఇతడు తన మంత్రశక్తిచే 'సాంపూ' అనే మిల్లును సృష్టించగలుగుతాడు. అందులో మీకేది కావాలంటే అది పుట్టిస్తుంది. అవుతుంది.

ఈ విధంగా 'కలివాలా' కావ్యం అనేక కథల పుక్కిటి పురాణాలలోను, పిట్టకథలలోను నిండివున్నది. ప్రపంచ జానపద సాహిత్యంలో ఇదొక ఉత్తమమైనదిగా ఎంచవచ్చును. అనేక యితర భాషలలోకి కలివాలా అనువదించబడింది.

ఇక ఫిన్నిష్ జానపద కథలకు, పురాతన జానపదగేయాలకు తేడా వుంది. వీటిలో ఎక్కువగా జంతువుల మీదుగా కలథల్లబడ్డాయి. భారతదేశంలో ప్రచారములోనున్న పంచతంత్ర కథలే యీ కథలకు మూలము అని చెప్పబడుతున్నది.

—....

మహిళా విద్యారంగ విస్తరణ

కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

భారతదేశంలో బాలుర విద్యారంగం, బాలికలవిద్యారంగం మధ్యగల వ్యత్యాసాన్ని సాధ్యమైనంత త్వరలో తొలగించడం ముఖ్యమని ఏర్పాటాల్లో ప్రణాళికాంతంలోగా ఈ వ్యత్యాసం తొలగిపోవాలనీ కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడన్నారు.

మహిళా విద్యావ్యవహారాల జాతీయ మండలి 7వ సమావేశాన్ని శ్రీ చాగ్లా నేడు ప్రారంభిస్తూ విద్యారంగంలో పురుషులకన్న స్త్రీలు వెనుకబడి ఉన్నతశాలం సమాజంలో సరైన ప్రగతి సాధ్యంకాదన్నారు. దేశంలో మహిళావిద్యారంగాన్ని ప్రోత్సహించి అభివృద్ధికి తెచ్చే నిమిత్తం కేంద్ర పథకాలు అనేక పథకాల్ని ప్రవేశపెట్టడానికి తాను సంసిద్ధమేనని కూడా ఆయన అన్నారు.

మహిళా విద్యారంగాన్ని విస్తరిపజేయడానికిగాను ఆర్థిక సమస్య అటుంచి టీచర్లకొరత, మహిళా టీచర్లకై నివాస గృహాలకొరత, ముఖ్యముగా గ్రామాలలో నివాస గృహాలేమి, పాఠశాలభవనాలఅధికవ్యయం, నగరంలో ఉంటున్న మహిళా టీచర్లు గ్రామాలకు పోదలచనితత్వం,గ్రామాలలోని వారు తమ పిల్లల్ని పాఠశాలలకు పంపనిరాకరించడం-ఇవన్నీ కారణాలేనని ఆయన అన్నారు.

ఒరిస్సా సూత్న నాయకత్వం

ఒక పరతుపై శ్రీ పవిత్రి మోహన్ ప్రధాన్ పోటీచేసే సూచన

భువనేశ్వర్, ఫిబ్రవరి 15

ఒరిస్సా శాసనసభ కాంగ్రెసుపార్టీలోని భిన్నవాదులవర్గం ముఖ్యుడు శ్రీ పవిత్రి మోహన్ ప్రధాన్ పార్టీ నాయకత్వానికి తాను పోటీచేస్తున్నట్లు తెలిపాడు. అయితే అధికార అభ్యర్థులుగా ప్రస్తుతమంత్రులు శ్రీ నీలమణి రౌతాయినిగాని, శ్రీ సదాశివ త్రిపాఠినిగాని నిలిపితేనే తాను పోటీ చేస్తానని ఆయన షరతుపెట్టారు.

మాజీఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ ఢిల్లీలో ఒక ప్రకటనచేస్తూ సూత్న ముఖ్యమంత్రిగా శ్రీ రౌతాయినిగాని, శ్రీత్రిపాఠిగాని ఏకగ్రీవంగా ఎన్నుకోబడగలరనిసూచన చేశారు.

ఒరిస్సా కాంగ్రెసు శాసనసభాపార్టీ 19న సమావేశమై సూత్న నాయకుని ఎన్నుకొంటుంది.

.....

భాషాసమస్యకు కేంద్రంలో ప్రాధాన్యం

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 15

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ఢిల్లీనుండి గతరాత్రి తిరిగి వచ్చారు. నేను ఒక గోష్ఠిలో ముచ్చటిస్తూ భాషాసమస్యకు కేంద్రప్రభుత్వం తీవ్రమైన ప్రాధాన్యమిచ్చి ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు.

స్వర్గీయ నెహ్రూ వాగ్దానాన్ని అమలు పరచడానికి రాజ్యాంగం సవరణ అవసరంకాదని కూడా శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు. అవసరమనుకుంటే అధికారభాషా చట్టాన్ని సవరించవచ్చునని ఆయన అన్నారు. ఢిల్లీలో కొన్ని వర్గాలవారి అభిప్రాయం ఇది అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

.....—

శ్రీ సుబ్బన్న శతావధానికి "గండపెండేరం"

తెనాలిలో సన్మాన సదస్సు

తెనాలి, ఫిబ్ర 15

శతావధాని శ్రీ సి. వి. సుబ్బన్న (పొద్దుటూరు)కు స్థానిక మున్సిపల్ నాగకళా మందిరంలో జరిగిన సరస్సులో స్వర్ణగండపెండేరం తొడిగి సన్మానం జరుపబడింది.

ఫిబ్రవరి 11న ఈ సన్మానోత్సవం జరిగింది. శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి అధ్యక్షత వహించారు.

స్వాగత సమితివారు, తెనాలి పద్మశాలిబహూత్తమ సంఘం, జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీలవారు సన్మాన పత్రాలు సమర్పించారు.

ఈ సన్మానసభను రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభించారు. దేశంలోని పండితులకు, కవులకు, కళాకారులకు తగు పరిగణన సహాయం లభించాలని శ్రీ గోపాలరెడ్డి కోరారు.

—

నగరంలోని ఉపాధ్యాయులకుబస్సు కన్సెషన్ ప్యాసులు

ప్రభుత్వానికి రాష్ట్రోపాధ్యాయ నగర శాఖ అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 15

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము కార్యాలయంవారు (హైదరాబాద్ నగర శాఖ), శనివారంనాడు సమావేశమై ఒక తీర్మానాన్ని ఆమోదించారు ఆ తీర్మానంలో రాష్ట్ర యస్. జి. టీలకు వలెనే నగరంలో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా కన్సెషన్ బస్సు పాసులు ఇవ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

మరో తీర్మానంలో ఉపాధ్యాయ సంఘం, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమాత్రం ఆలస్యం కాకుండా ప్రాథమిక - మాధ్యమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అలవెన్సులను మంజూరు చేయవలసిందని కోరారు.

హైదరాబాద్ నగరం మి. 1 నగరముగా ప్రకటించబడిన దృష్ట్యా ప్రభుత్వం ఉపాధ్యాయులకు కంపెన్ సేటరీ అలవెన్సులను తగిన విధముగా పెంచవలసిందని కోరారు.

టీచర్ ట్రేనింగ్ స్కూలు శిక్షణ పొందే వాళ్ళకు పూర్తి జీతాలు ఇవ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ దేనికతమ పూర్ణ తీర్మానాన్ని మరోసారి కౌన్సిల్ పునరుద్ఘాటించింది.

.....

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 17న జరుగుతుంది. అప్పుడు భాషావిధానాన్ని గురించి చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది. అదేరోజున బడ్జెట్ సమావేశము ప్రారంభమౌతుంది.



హైదరాబాద్-ఎ

బుధవారం ఫిబ్రవరి 17

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 గానసుధ (శ) 7-45 కె. ఎమ్. జేగ్: తుమ్రీ 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం: 8-30 ఎన్. మీనాక్షి: వయొలిన్, 9-00 వాతావరణ సూచన.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-15 హైదరాబాద్ లివలె, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము, 1-30 రసూల్ బాయ్(శ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన కన్నడ లోకులకు, 2-10 ఉ-వా, 2-20 (శ).

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు లివలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ లివలె, 7-30 చిత్రికద బం, 8-00 నాటిక, 8-30 కె.ఎమ్. జేగ్: తుమ్రీ. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే), 9-45 రూపకం (ఉర్దూ). 10-15 కె.ఎమ్. జేగ్: 10-30 అం-వా. 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలో సై)

ము॥ 11-45 పాఠాల సావిత్రిదేవి, 12-30 హైదరాబాద్ ఎవలె, 1-30 ఎన్. రాధాకృష్ణనాయుడు: క్లారినెట్. 1-40 హైదరాబాద్ ఎవలె, 2-00 పాఠాల సావిత్రిదేవి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదుఎవలె, 8-30 పాఠాల పాఠాలదేవి, 8-55 హైదరాబాద్ ఎవలె, 9-15 చెప్పుకోతగ్గ వార్తలు, 9-30 హైదరాబాద్ ఎవలె, 9-45 ఎన్. మీనాక్షి: వయొలిన్, 10-30 హైదరాబాదు ఎవలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-సి

245.9 మీ (1230 కిలోసై)

విధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము, 7-30 గద్దె వెంకటరామకుమారి, 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం, 8-30 హైదరాబాద్ ఎవలె-

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము, 1-30 లలిత సంగీతం: 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సరస వినోదిని సమస్యాపూరణము, 7-45 లక్ష్మీ నారాయణ మిళాని బోర్ ఉన్కే నాటక్ ప్రసంగం (హిందీ) కె. వెంకటేశ్వరరెడ్డి, 7-55 విరామ సంగీతం, 8-00 ఆంధ్ర చక్రవర్తి నాటిక రచన: ఎమ్. వి. ఎస్. ప్రసాదరావు (హిత్రి), 8-30 ఫిల్మ్ సంగీతం, 8-45 వాద్యబృందం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 భోకన్, 9-25 విరామ సంగీతము, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-45 లలిత సంగీతం: 10-00 గద్దె వెంకటరామకుమారి, 10-8 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

.....—.....

కారు ప్రమాదంలో నెదర్లాండ్స్ అధికారి మృతి

న్యూఢిల్లీ ఫిబ్ర 15

నెదర్లాండ్స్ దౌత్య కార్యాలయములో ఛాన్సలర్ జి. స్కాఫర్ నిన్న ఢిల్లీ సమీపాన జరిగిన కారు ప్రమాదంలో చనిపోయాడు అతని వయస్సు 48. కారులోఉన్న అతని కుమారుడు (7) కూడా చనిపోయాడు. వీరిరువురూ వేటకై వెళ్ళారనీ, కారు ఒక రెట్టుమ గుద్దుకోగా ఈ ప్రమాదం సంభవించిందనీ తెలుస్తున్నది.

హిందీ వ్యతిరేకతను పరిష్కరించడానికి మార్గం

హిందీయేతరప్రాంతాలవారినిప్రధానిగాచేయాలని లోహియా సూచన

సికింద్రాబాద్, ఫిబ్రవరి 15

సికింద్రాబాద్ కంటోన్మెంటు ప్రాంతంలోవున్న ఒక ప్రాథమిక పాఠశాలలో నేటి విద్యావిధానాన్ని విమర్శిస్తు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా మరియు హైదరాబాద్ పురపాలకసభ్యుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి ఉపన్యసించారు. ఈపాఠశాలకు శ్రీ జి. అజయ్య, పూర్వ పురపాలక సంఘ సభ్యుడు, వ్యవస్థాపకుడు.

అతర్వాత జరిగిన సభలో డా. రామ మనోహర్ లోహియా మాట్లాడుతూ ఇలా అన్నారు. "దేశములోనున్న కంటోన్మెంటు ప్రాంతాల్లో నివసించే ప్రజలమొత్తం సుమారు ఒకకోటి. వాళ్ల పురపాలక అధికారాలు సైనిక అధికార నియామకాలవల్ల దెబ్బతింటున్నాయి. కంటోన్మెంటులో వుండే ప్రజలంతా ఏకమై తమ ప్రజాస్వామిక హక్కులకోసం, ముఖ్యంగా గుడిసెల్లో వుండేవాళ్ళు-ఇళ్లులేనివాళ్ళు ఆందోళన జరపడం అవసరం. కాని ఆందోళనలన్నీ ఒక ఏకీకృత దృక్పథములో సడవకపోతే అర్థరహితంగా అపాయకరంగా పరిణమిస్తాయి. పరిహేతు సంవత్సరాల నుండి భారతీయప్రజలు ఏకీకృతదృక్పథాన్ని కోల్పోతున్నారు భాషాసమస్యను అందరికి నచ్చేట్టు-ఒక క్రమవిధానంలో పరిష్కరించడానికి ప్రయత్నించడం మంచిది, కాయిదా చేయడము మరికొన్ని అల్లర్లకి దారితీస్తుంది. మొదటి ప్రయత్నంగా ప్రధానమంత్రి శ్రీలాల్ బహాదూర్ శాస్త్రిగారు వెంటనే రాజీనామాచేసి అతర్వాత కొంతకాలం వరకు హిందీప్రాంతాలనుండి ప్రధానమంత్రిగా ఎవరిని రాకుండా చూడడం అవసరం. ఈదర్య హిందీప్రాంతాలతోపాటు-ఒరిస్సా-ఆంధ్రప్రాంతాలు కూడా (భాషావిషయకంగా) ఎంతో దారిద్ర్యములో వున్నాయనే మహా సత్యాన్ని బయల్పరుస్తుంది. ఈ దారిద్ర్యానికి కారణం ఇంగ్లీషును పరిపాలనలో విద్యాబోధనలో పరిశ్రమల్లో ఉపయోగించడం. ఒక హిందీప్రాంతపు మనిషి ఈదేశ ప్రధానమంత్రి కావడం మానేస్తే ఈప్రాంతాలకు న్యాయం-సమానత సమకూరుతుంది.

—

డా॥ రాధాకృష్ణకు కెక్కొనెన్ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

ఫిన్లాండ్ అధ్యక్షుడు డా॥ కెక్కొనెన్

బఠానీ గింజలనుండి గర్భ నిరోధక మాత్రలు

కలకత్తా, ఫిబ్రవరి 15

17 సంవత్సరాల పరిశోధనానంతరము కలకత్తా వైద్యుడు సుధీర్ సన్యాల్ స్త్రీ పురుషుల కిరువురికీ ఉపయోగించగలగర్భ నిరోధక మాత్రలు కనిపెట్టారు.

మెటాక్సిలో హైడ్రోక్వీన్ అనే ఈ ఔషధము మామూలు బఠానీ గింజల నుండి తయారు చేయబడినది. ఇంతవరకు అధిక సంఖ్యలలో స్త్రీ పురుషులపేఇది ప్రయోగాత్మకముగ వాడబడి విజయవంతమైన ఫలితాల నిచ్చినది. భార్యాభర్తలు యిరువురు ఈమాత్రలను క్రమానుగతంగా వాడుతే గర్భం కలిగే అవకాశాలు నూటికి 75 శాతముతగ్గుచున్నవని తేలుచున్నది.

19-2-65 నుండి

శ్రావ్యమైన సంగీతం, వినోదాన్నిచ్చే కుటుంబ గాథా చిత్రం

శ్రీనివాస్ ఆర్టు ప్రొడక్షన్స్ :

"మాంగల్యమే మగువధనం"

(తెలుగు)

డా॥ ఎస్. వి. రంగారావు, దేవిక, శివాజీగణేశన్ తదితరులు

దర్శకత్వం:

పి. మాధవన్

సంగీతం:

కె. వి. మహాదేవన్

రాజేశ్వర్ రాహత్

సికింద్రాబాద్ హైదరాబాద్

రీగల్ - ఖైరతాబాద్

—ప్రమోద్ పిక్చర్స్ రిలీజ్

పూర్వపు ఇందూరు ఇప్పటి నిజామాబాదు

1905 సంవత్సరంవరకు నిజామాబాదు జిల్లాకు ఇందూరు జిల్లా అని పేరుండెడిది. నేటికీ ఈ జిల్లాలోని వివిధ తాలూకాలలో కనబడుచున్న సుందర దేవాలయాలను, కోటలను, మసీదులనుబట్టి యీ జిల్లా చరిత్రాత్మకమైనదని చెప్పవచ్చును. చాళుక్య రాజ్య స్థాపన జరిగిన 10వ శతాబ్దం మొదలు కాకతీయసామ్రాజ్యం అంతమైన 14వ శతాబ్దం పూర్వార్థంవరకు తరువాత యేర్పడిన బహుమనీ, కుతుబ్ షాహీ మొగలు పాదుషాల పరిపాలనాకాలంనాటి చరిత్రచిహ్నాలు ఈ జిల్లాలో విరివిగా నున్నవి.

నిజామాబాదుజిల్లా 8095 చదరపు మైళ్ళ విస్తీర్ణం గలిగి 10,22,018 మంది జనాభాతో నొప్పారుచున్నది. ఈ జిల్లాలో ఏడు తాలూకాలు, 928 గ్రామములు వున్నవి. దీనిని వ్యవసాయక జిల్లాయని చెప్పవచ్చును. వరి, చెరకు, జొన్న, మొక్క జొన్న, వేరుశనగ, ప్రత్తి మరియు నపు యీ జిల్లాలో పండునట్టి ప్రధాన పంటలు. ఈ జిల్లాలో కురియు సగటు వర్షపాతము 41.88 అంగుళములు. మంజీరా నదిపై నిర్మింపబడిన నిజాంసాగరు ప్రాజెక్టు బోధన్, బాన్సువాడా ఆర్మూరు, నిజామాబాదు తాలూకాలకు నీటివసరులను కలిగించుచున్నవి.

వ్యవసాయము:-నిజాంసాగర్ అనగట్ట పున్యమా అని రైతాంగమునకు అనావృష్టి బాధలులేవు. ఎరువుల వాడకము రాష్ట్రములోని యితర జిల్లాలలో కంటే ఈ జిల్లాలో విపరీతమయినది. అమోనియంసల్ఫేట్ సాలుకు 40000 టన్నుల నుండి 60000 టన్నుల వరకు వ్యయమగుచున్నది. ఈ జిల్లాలోని 7 బ్లాకులలో 1963-64 సంవత్సరంలో సమష్టి వ్యవసాయము అమలులోపెట్టబడినందున అదనపు వ్యవసాయ శాఖాధికారి నియామకం జరిగినది. బాన్సువాడా తాలూకాలోని బొప్పాస్‌పల్లి గ్రామంలో పెద్దసైజు విత్తనముల కేంద్రముగలదు. సాలుకు 50 నుండి 75 టన్నుల విత్తనములు ఈ కేంద్రం నుండి ఉత్పత్తి చేయబడి జిల్లాలోని వివిధ సమితులకు సరఫరా చేయబడుచున్నది. రుద్రూరు గ్రామములోని వ్యవసాయ పరిశోధనా కేంద్రము ద్వారా చెరకు, వరి, వేరుసెనగ మొదలగు పంటలపై పరిశోధనా కార్యక్రమము నిర్వహింపబడుచున్నది.

బాన్సువాడా పంచాయతీ సమితిలో 1961-62లో ఎక్స్‌టెండెడ్ న్యూక్లేస్ ప్రోగ్రామ్ అమలుపరచబడినది. కొన్ని పాఠశాలలోని తోటలలో మేలిరకపు కూరగాయలను ఉత్పత్తిజేసి విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికై ఉపయోగించుట జరిగినది. ఈ పథకము క్రింద 5 ఆయిల్ ఇంజనులు సమితికి సప్లయిచేయబడినవి. 1964-65లో 1964 సెప్టెంబరు మాసమువరకు అట్టి తోటలలో 187.500 కిలోగ్రాముల కూరగాయలు పండించబడినవి.

జపాను పద్ధతి వరిసాగు ఈజిల్లాలో విస్తారముగా అమలుపరచబడుచున్నది. గత సంవత్సరము జపాను పద్ధతివాటు 1,24,661 ఎకరములలో వేయబడినది.

సహకార బ్యాంకులు:- సహకార బ్యాంకుల స్థాపనవిషయంలో ఈ జిల్లా తెలంగాణాలో మొదటిది. ది 22-11-1922 న రిజిస్టరు కాబడిన లో ఆపరేటివ్ సెంట్రలుబ్యాంకు వీరి లో ప్రముఖపాత్ర వహించుచున్నది ప్రస్తుతము బోధన్ బాన్సువాడాలలో దీని బ్రాంచ్‌ఆఫీసులు వున్నవి. దీని ద్వారా రూ 1,15,67,660 లు వివిధ సహకార సంఘములకు సప్లయిచేయబడినవి. డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ, మరి మూడు ప్రైమరీ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు ఆర్మూర్, కామారెడ్డి, బోధన్, బాన్సువాడా తాలూకాలలో పనిచేయుచున్నవి. కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ మరొకటి సారంగపూరులో గలదు. మూడు కో-ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీలు, మూడు పాలసరఫరాసంఘాలు పనిచేయుచున్నవి.

కో-ఆపరేటివ్ స్టోర్సు:- కన్యూమర్ కో-ఆపరేటివ్ స్టోర్సులు నిజామాబాదులో నాలుగు న్నూ, పోచంపాడులో ఒకటిన్నిగలవు.

740 గ్రామములు బహుళార్థ సాధక సహకార సంఘములద్వారా మరియు అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల ద్వారాను లాభమును పొందుచున్నవి. అనగా జిల్లాలోని ఈ లాంటి గ్రామములు 82 శాతం

వైద్యసౌకర్యము: మొత్తముజిల్లాలో పది వైద్యశాలలు, పదిప్రాథమిక ఆరోగ్య కేంద్రములు గలవు. ఇవిగాక ఏడు ఆయుర్వేద వైద్యశాలలు, ఆరు యునాని వైద్యశాలలు, 10 గ్రామీణ వైద్యశాలలు గలవు. ఎల్లారెడ్డిలో కుష్ఠురోగులకొరకు వైద్యశాల, తౌటపల్లిలో ఒక ప్రసూతి కేంద్రమునూ గలవు. స్థానిక వైద్యశాలలోని మంచముల సంఖ్య 150. ఇతర తాలూకాలలో 174. నిజామాబాదు వైద్యశాల నర్సులకు, మిడ్ వైఫ్‌లకు శిక్షణకొరకే ప్రముగా గూడా పనిచేయుచున్నది. అట్లు శిక్షణపొందిన 45 మంది మిడ్ వైఫ్స్ ప్రైమరీ హెల్తు సెంటర్సులో నియమింపబడిరి.

నీటి సౌకర్యము: నిజాంసాగర్ ప్రాజెక్టు గోదావరి యొక్క ఉపనదియైన మంజీరానదిపై నిర్మించబడిన నిజాంసాగర్ ప్రాజెక్టువలన 2,75,000 ఎకరముల భూమికి నీరు లభించుటయేగాక 15,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యగుచున్నది.

పోచారం ప్రాజెక్టు: ఇది 1922లో నిర్మితమైనది. దీని నిర్మాణమునకు రూ. 27.11 లక్షలయినవి. దీనికిగల 72 పిల్లకాల్వలద్వారా 42 గ్రామములకు నీరు లభించుచున్నది. దీనిద్వారా 9068 ఎకరములకు నీటిసరఫరాగలుగుచున్నది.

రామడుగు ప్రాజెక్టు: 1961-62 లో ఈ ప్రాజెక్టు 80.825 లక్షల రూ. లతో నిర్మించబడినది. చిన్న కాల్వల త్రవ్వకము పూర్తిగావచ్చినది. రూ. 21,400 ల ఖర్చుతో రైట్ ఫ్లాంక్ కెనాల్ త్రవ్వించబడుచున్నది. ప్రాజెక్టు నిర్మాణము పూర్తియైనది. 500ఎకరాల భూమికి 1964-65 లో నీరు సరఫరా చేయబడినది.

పోచంపాడు ప్రాజెక్టు: గత సంవత్సరం శ్రీ యే. నెహ్రూ పోచంపాడు ప్రాజెక్టునకు శంకుస్థాపన చేసిరి. దీని క్రింద 5 7 లక్షల ఎకరముల భూమి నీటి వసతిని పొందును. 89.8 కోట్ల రూ.లు ఈప్రాజెక్టుపైన ఖర్చుఅగునని అంచనా.

విద్య:- ఈ జిల్లాలో 871 ప్రాథమిక పాఠశాలలు, 46 మాధ్యమిక పాఠశాలలు, 81 ఉన్నత పాఠశాలలు గలవు. వీనిలో 2479 మంది ఉపాధ్యాయులు, 71,178 మంది విద్యార్థులు గలరు. ఇవిగాక ఉపాధ్యాయశిక్షణా కేంద్రము ఒకటి; ప్రైవేటు అభ్యర్థుల శిక్షణాకేంద్రములు రెండు, కళాశాలలు రెండు, బహుళార్థ సాధకోన్నత పాఠశాలలు రెండు, ఇంగ్లీషు మీడియం గల ప్రైమరీ స్కూళ్ళు మరియు కాన్వెంటు స్కూలు ఒకటి గలవు.

పరిశ్రమలు: ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రణాళికా కాలములో ప్రయివేటు రంగములో యీ క్రింది పరిశ్రమలుస్థాపించబడినవి. 1.సిమెంట్ టాయిల్ వర్క్స్. 2. అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్స్ అండ్ ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్, 3 సైకిల్ ఇండస్ట్రీ, 4. ప్లాస్టిక్ బ్యాంగిల్ ఇండస్ట్రీ, 5. ఖండ్సారీ ఫ్యాక్టరీలు 8.

ఇవిగాక జానకంపేటవద్ద 15 లక్షల ఖర్చుతో ఒక ఇండస్ట్రియల్ ఇస్టేట్ నిర్మించుటకు ఆర్మూరు తాలూకాలోని కిసాన్‌నగర్ వద్ద రూ. 8,15,000లతో రూరల్ ఇండస్ట్రియల్ ఇస్టేట్ ప్రభుత్వము మంజూరు చేసినది.

పారిశ్రామిక సహకారసంఘములు: వడంగము, కుమ్మరి, చెప్పులతయారు మొదలగు పరిశ్రమలకై 115 మంది సభ్యులతో అయిదు పారిశ్రామిక సహకార సంఘములు మొదటి ప్రణాళికాకాలములో రిజిస్టరు చేయబడినవి. రెండవప్రణాళికా కాలములో 1862 మంది సభ్యులతో 55 కుటీర పరిశ్రమ సహకార సంఘములు రిజిస్టరు కాబడినవి. (సజ్జన్ సింగ్)

దిగుమతి విధానంలో పొదుపరితనం

విదేశీ మారక ద్రవ్య పరిస్థితి దృష్ట్యా ఇంకా అవసరమని శ్రీ మనూభాయిషా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

వచ్చే లైసెన్స్ పీరియడ్‌కు కూడా దిగుమతివిధానంలోపొదుపరితత్వంఅవలంబించాలని దేశానికి గలవిదేశీమారక ద్రవ్య పరిస్థితి దృష్ట్యా ఈ పొదుపరితనం ముఖ్యమనీ కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా నేడిక్కడ వెల్లడించారు.

విడివిడి వస్తువుల దిగుమతి విధానాన్ని సడలించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేనందుకాయన విచారంవ్యక్తపరిచారు. ఎగుమతులు పెరిగినదాన్ని విదేశీ ద్రవ్యపు నిలవలు కూడా పెరిగినప్పుడు దిగుమతి ధాన లో జరిగినతోడేలేమైనా ఉంటే వీలున్నంత త్వరలోనే తొలగింప బడగలవని మాత్రం శ్రీ మనుభాయిషా హామీ ఇచ్చారు.

ఎగుమతి- దిగుమతి సలహామండలి ద్విదిన సమావేశాన్ని శ్రీ మనూభాయిషా నేడు ప్రారంభించారు. భారత దేశంలో పరిశ్రమలకు అవసరమైన పెట్టుబడి సరుకులు, మాడిపదార్థాలు, స్పేర్ విభాగాలు, ఇతర యంత్ర పరికరాలు క్రమంగా అడదంలో లోపం ఉండరాదనే కేంద్రం భావిస్తున్నదని శ్రీ షా అన్నారు.

ఎగుమతి దిగుమతి వ్యాపారాల కంట్రోలు సంస్థ నిర్వహణ వ్యవహారాలను పరిశీలిస్తున్న సంఘత్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందజేయగలదనీ వచ్చే లైసెన్సింగ్ పీరియడ్‌లో ఆ నివేదిక సిఫార్సులు అమలు పరచబడగలదనీ కూడా శ్రీ షా తెలియజేశారు.

ఈ పరిశీలనా సంఘానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. సి. మధూర్ అధ్యక్షుడు.

ఫిబ్రవరి 5 నాటికి ఉన్న లెక్కల ప్రకారం సెటిల్‌మెంట్ నిల్వలు 80.5 కోట్లు మాత్రమే ఉన్నాయని కూడా శ్రీ మనూభాయిషా వెల్లడించారు. తేయాకు పరిశ్రమకు ఆర్థిక సహాయం కల్పించే ఉద్దేశంతో ఏర్పాటయిన కమిటీ సిఫార్సులు చాలావరకూ కేంద్ర ఆమోదించిందనీ మరికొన్ని ఇంకా పరిశీలనలో ఉన్నాయనీ శ్రీ షా అన్నారు ఈ కమిటీకి శ్రీ వి. వి. దారి అధ్యక్షుడు.

శ్రీ షా తమప్రసంగంలో తక్షణమే దేశంలో జనము కొరతనమీ ఉండబోదని సూచించారు. యెగుమతులను పెంచడానికిగాను కలకత్తాలో శాశ్వత ప్రాతిపదికపై జనపనార వస్తువుల ప్రదర్శనం నిర్వహించబడుతుందని ఆయన అన్నారు. 45 వేల టన్నుల పోయా చిక్కుళ్ళ నూనె దిగుమతికి లైసెన్సులుజారీ చేసేందుకు ఏర్పాట్లు సాగుతున్నట్లుకూడా ఆయన ప్రస్తావించారు. దీనివల్ల దేశములో వాడుకనూనెల ధరలు తగ్గవచ్చునని ఆయన సూచించారు.

....—

నూలువస్త్రాల ఉత్పత్తి జనవరి సమీక్ష

బొంబాయి, ఫిబ్రవరి 15

ఈయేడాది జనవరి నెలలో జవుళి మిల్లులు 8 కోట్ల 8 లక్షల గజాల నూలునూ, 40 కోట్ల మీటర్ల నూలు వస్త్రాలనూ ఉత్పత్తి చేశాయని అంచనా, అని అఖిలభారత చేనేత మండలి యీవారాంతపత్రికా ప్రకటనలో తెలియజేసింది.

....—

నగరంలో నేడు

సాయంత్రము 5-30 గంటలకు ఉస్మానియా మహిళాకళాశాల వార్షికోత్సవము రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టంభాను పిళ్ళై అధ్యక్షతన జరగనున్నది. శ్రీమతి పొన్నమ్మభానుపిళ్ళై బహుమతి వితరణ చేస్తారు.

శరీర దార్ఢ్యతకు జాతీయ బహుమతులు

ఈనెలలోనే పోటీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

శరీర దార్ఢ్యత విషయములో జాతీయ బహుమతులు బహూకరించే నిమిత్తము ఈనెల 20, 21వతేదీలలో బెంగుళూరులోని వ్యాయామ విద్యా కళాశాలలో 4వ అఖిల భారత పోటీ నిర్వహించబడుతుంది. 1964 నవంబరులో దేశములో వివిధ ప్రాంతాలలో జరిగిన పోటీలలో ఎన్నిక అయిన 59 మంది ఈ అఖిల భారత పోటీలో పాల్గొంటారు. వీరిలో 8 మంది స్త్రీలు కూడా ఉన్నారు.

శరీర దార్ఢ్యత విషయములో పలువురు క్రీడాకారులు, యువకులు ఉన్నత ప్రమాణాలు సాధించేందుకు ప్రోత్సాహము కల్పించేందుకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 1963 లో ప్రత్యేక పథకము ఒకటి ప్రారంభించింది. ప్రాంతీయ స్థాయీ పోటీలలో వారు సంపాదించే అర్హతలనుబట్టి సర్టిఫికేటు ఒకటి, రెండు లేదా మూడు నక్షత్రాలు చిహ్నించిన చిహ్నాలు బహూకరిస్తారు. మూడు నక్షత్రాల చిహ్నాలు గెలుచుకొన్న వారిని అఖిల భారత పోటీ నిమిత్తము ఎంచుకోవడం జరుగుతుంది.

....—

రేడియో లైసెన్సులు మంజూరు చేయడంలో క్రొత్త పద్ధతి

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

రేడియో లైసెన్సులను మంజూరు చేయటానికిగాను, తంతి, తపాలాశాఖ వారు క్రొత్తగా చిన్న సైజులో పుస్తక పరివేష పెడ్తున్నారు. రేడియో లైసెన్సులను అచ్చు కాగితంపై మంజూరుచేసే ప్రస్తుత పద్ధతిని రద్దుచేసి ఈ యేడు ఈ క్రొత్త పుస్తకాన్ని పరివేష పెట్టుతారు. ఈ క్రొత్త పద్ధతి పరిశీలనం, ఐదు సంవత్సరములవరకూ రేడియో లైసెన్సులను తపుస్తకంలో నమోదుచేసుకుంటూ ఉండవచ్చు. ఒకేసారి మూడు వత్సరాలకు అంతకు మించిన కాలానికి లైసెన్సు పొందే వారికి తక్కువ రేటుకు లైసెన్సులు మంజూరు చేయబడుతుంది.

కమ్యూనికేషన్స్ శాఖామంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా చేసిన సూచనను సరిచి ఈ క్రొత్త రేడియో లైసెన్సు పుస్తకాన్ని తయారుచేశారు. ఒకరినుంచి మరొకరికి రేడియో లైసెన్సు, రేడియో సెట్ మార్చుకుగురించిన వివరాలనూ, ఒక పోస్టాఫీసు నుంచి మరో పోస్టాఫీసుకు బదిలీచేసుకుంటే గురించిన వివరాలనూ, గుర్తించటానికి దీనిలో తగు సౌకర్యం కల్పించబడింది. ప్రత్యేకంగా బ్లాక్ కాస్టు రిసీవర్ లైసెన్సు రుసుము తపాలా బిళ్ళలను ఆకర్షణీయంగా తయారుచేసి జారీ చేయాలని తంతి, తపాలాశాఖ నిర్ణయించింది. లైసెన్సును పొడిగించుకున్న సందర్భాలలో ఈతపాలాబిళ్ళను వాడుతారు. లైసెన్సును పొడిగించుకున్నదానికి గుర్తుగా ఈ తపాలా బిళ్ళలమీద, లైసెన్సు మంజూరు చేసే పోస్టాఫీసు ముద్రణ వేస్తుంది.

ఈ క్రొత్త పుస్తకంలో అనుమతించబడిన ప్రకటనలు కూడా ముద్రించబడుతాయి.

....

అమెరికాలో భారతీయ చలన చిత్రాలకు ప్రదర్శనావకాశాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

ఇటీవల అమెరికాలో పర్యటనజరిపి వచ్చిన భారతీయ చలన చిత్ర వ్యవహారాల ప్రతినిధివర్గం భారత ప్రభుత్వానికి అందచేసిన నివేదికలో ఎడిటింగు, సక్షిప్తంగా కథానువాదం జరిగినప్పటికీ అమెరికాలో భారతీయ కథా చిత్రాలకు పెద్ద గిరాకీ లభించగలదనీ అయితే భారతీయ డాక్యుమెంటరీ చిత్రాలు ఉత్తమ తరగతికి చెందినవని కావడంచేత ప్రాధాన్యత పొందగలవనీ తెలియచేసింది.

ఈ ప్రతినిధి వర్గంలో భారతీయ చలన చిత్రాల ఎగుమతి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఏ. ఎస్. వాయర్, ఈ సంస్థ డైరెక్టర్లు శ్రీ అజిత్ లోన్, శ్రీ దిలీప్‌కుమార్, శ్రీ ఏ. ఎల్. శ్రీనివాసన్ సభ్యులు, వారు ఎన్నిక చేసిన 12 కథా చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలను అమెరికా తీసుకొని వెళ్ళారు.

భారతీయచలన చిత్రాలకు అమెరికాలో ప్రదర్శనావకాశాల విషయమై పరిశీలించేందుకుగాను వారి పర్యటన జరిపారు.

రాంజీట్రోఫీ క్వార్టరు ఫైనల్సు:

హైద్రాబాదుకు విజయం తథ్యం: ఆరు వికెట్లకే 635 పరుగులు

బెంగాలు మొదటి ఇన్నింగ్సులో 219 పరుగులు రెండవ ఇన్నింగ్సులో 5 వికెట్లకు 115 పరుగులు

హైదరాబాదు, ఫిబ్ర 15

ఇక్కడ మూడు రోజులుగ హైదరాబాదు-బెంగాలు జట్ల మధ్య జరుగుచున్న రాంజీ ట్రోఫీక్వార్టరు ఫయినల్స్ క్రికెట్ పోటీలో బెంగాలు జట్టు నేడు ఆట అంతమయ్యేవేళకు తన రెండవ ఇన్నింగ్సులో అయిదు వికెట్ల నష్టానికి 115 పరుగులు సాధించినది. అంతకు క్రితము అంటివేళకు 219 పరుగుల్ల మొదటి ఇన్నింగ్సులో అన్ని వికెట్లను కోల్పోయినది.

నిన్న జరిగిన రెండవరోజు ఆటలో హైదరాబాదు జట్టు బ్రహ్మాండమైన స్థాయిలో ఆరు వికెట్లకు 635 పరుగులు సాధించి ఆట డిక్లేరు చేసినది. నిన్నటి ఆటలో ఎన్నో రికార్డులు స్థాపించబడ్డాయి. జట్టునాయకుడు జయసింహ తన క్రీడాదళములో ఇరవైకన్నా ఎక్కువ పరుగులు-269 నిన్న చేశారు. అదేవిధముగా మహేందర్ కుమార్ 185 పరుగులు కొట్టాడు. వీరిద్దరుకలసి అయిదవ వికెట్టుకై చేసిన 332పరుగులు రాంజీట్రోఫీ పోటీలలో హైదరాబాదుజట్టు ఇతరుల మొదటి ఇన్నింగ్సులో అయిన మొత్తముకూడ స్థానికజట్టుకు రికార్డు. జయసింహ 398 నిముషాలలో 37 ఫోర్లతో 259 పరుగులుకొట్టి, మిశ్రా విసిరినబంతిని గుహాఠాకూర్త పట్టుకోగా అవుతయ్యాడు. మహేందర్ కుమార్ 20 ఫోర్లుకొట్టి 185 పరుగులుసి సర్కారు వేసిన బంతిని గోస్వామి క్యాచ్ చేయగా అవుటయ్యాడు. వహీద్ యార్ ఖాన్ 67 పరుగులతో ఆట డిక్లేర్లు చెయబడే సమయానికి అవుటు కాకుండా ఉన్నాడు.

మిగిలిన 67 నిముషాల ఆటలో బెంగాలు ఆటగాడు ఘోష్ 10 పరుగులుచేసి ఆలిద్ అలీ విసరిన బంతికి ఎల్. బి. డబ్ల్యు కాగా పెవిలియన్ చేరినాడు. ఆట ముగిసే వేళకి గుహాఠాకూర్త, తపన్ రాయ్‌లు 25, 14 పరుగుల స్కోరులతో ఆడుతూ ఉన్నారు.

నేటి ఆటలో బెంగాలుజట్టు మొదటి ఇన్నింగ్సులో 219 సమాప్తమయిపోయింది. స్థానికబౌలర్లు మహేందర్ కుమార్ జయసింహాలు, స్థానికక్రీడాకారులచే సమర్థవంతమయిన ఫీల్డింగు బెంగాలుజట్టు పతనానికి ముఖ్య కారణములు. లంచివేళకు 70 నిముషాలకు ముందే సమాప్తమయిన బెంగాలు మొదటి ఇన్నింగ్సులో గణనీయమైన అంశము జట్టు నాయకుడు పంకజ్ రాయ్, గుహాఠాకూర్తలు మూడవ వికెటుకై చేసిన 77 పరుగులు గుహాఠాకూర్త 14 ఫోర్లుచేసి 216 నిముషాలు ఆడి తన జట్టులో అందరికన్నా అధికంగా 85 పరుగులు సాధించాడు. పంకజ్ రాయ్ 91 నిముషాలు ఆడి 40 పరుగులు కొట్టాడు.

నేడు పతనమయిన 14 బెంగాలు వికెట్లలో 10 వికెట్లు క్యాచ్‌ఔట్ కాబడటమువలన పడిపోయాయి.

మహేందర్ కుమార్ బెంగాల్ మొదటి ఇన్నింగ్సులో 87 పరుగులిచ్చి 6 వికెట్లను, జయరాయ్ 48 పరుగులిచ్చి మూడు వికెట్లను పడగొట్టారు. బెంగాలు "ఫాలోఆన్" చేస్తూ రెండవ ఇన్నింగ్సులో నేడు ఆట ముగిసే వేళకు గోస్వామి 11 పరుగులతో మిశ్రా 25 పరుగులతో ఆడుతూ ఉన్నారు. స్థానిక బౌలరు గోవిందరాజన్ 49 పరుగులిచ్చి మూడు వికెట్లను సాధించాడు.

ఓటమిను డి తప్పించుకొనడానికి బెంగాలుజట్టు ఇంకా 802 పరుగులు సాధించవలసి యుంటుంది. ఇప్పటివరకు జరిగినఆట దృష్ట్యా ఇది అసాధ్యమయిన విషయము కాబట్టి హైదరాబాదు జట్టు విజయము నిస్సందేహముగా పొందగలదు.

....—

ఫ్రాన్స్‌నుండి 70 వేల టన్నుల గోధుమలు

శ్రీ శాస్త్రి కోర్కెకు పాంపిడో అంగీకారం

న్యూఢిల్లీ, ఫిబ్ర 15

వెంటనే 70 వేల టన్నుల గోధుమలను సప్లయిచేయవలసి దిగా భారత దేశం కోరినందుకు ఫ్రెంచి ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

ఇటీవలగా ఫ్రెంచి ప్రధాని పాంపిడోతో చర్చల సందర్భంగా భారత ప్రధాని శ్రీ శాస్త్రి గోధుమల సప్లయిని కోరారు.

(అమెరికాలో రేవు కార్మికుల సమ్మె కారణంగా భారతదేశానికి గోధుమల సప్లయి పరిస్థితి కొంత మందగించింది.)

షావు గుమాస్తాలకు ప్రభుత్వం తోడ్పాటు

శ్రీ బి.వి. గురుమూర్తి హామీ

హైదరాబాదు, ఫిబ్ర 15

షావు గుమాస్తాలు తమ సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వంతో సహకరించాలని ఆర్. టి. సి, అధ్యక్షులు శ్రీ వి. వి. రావు సలహా ఇచ్చారు. నిన్న సాయంత్రం ప్రకాశగిర్జీకోటీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ షావు గుమాస్తాల సదస్సుకు అధ్యక్షతవహిస్తూ ఉభయ ప్రాంతాల షావు గుమాస్తాల ప్రయోజనాల రక్షణకై ఏకీకృత బిల్లు సిద్ధం చేయబడి అదినెలఖర్చుకమిటీ పరిశీలనలో ఉండటం హర్షదాయకమన్నారు. షావు గుమాస్తాల వేతనాలు చాలా కొద్ది అని వీరి జీవన పరిస్థితులు అభివృద్ధి పరచవలసిఉన్నదని, ఈ నిమిత్తమై ఏకీకృత బిల్లు తోడ్పడవచ్చునని వీరు ఆశించారు. గుమాస్తాలు ఐక్యముగా వ్యవహరించి తమ సమస్యలు బలపరచుకుంటే ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చునన్నారు.

ఈ సదస్సును కార్మిక సమాచార శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభిస్తూ ప్రభుత్వము సదాపనివారల ప్రయోజనాల రక్షణకు కృషి చేయగలదని తెలిపారు. జంటనగరాలలోని షావు గుమాస్తాలు గూడా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని తగు త్యాగాలు చేశారన్నారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్ గూడా ప్రసంగించారు. కండూరు నాగభూషణం ఎం. ఎల్. ఎ. ప్రభుత్వం షావు గుమాస్తాల నిర్లక్ష్యం చేయరాదని వీరు చాలాకాలముగా యజమానులచే పీడింపబడుతున్నారన్నారు.

శ్రీ టి. అయ్యన్న ఎం. ఎల్ ఎ, జి. వెంకటస్వామి గారలు షావు గుమాస్తాలు మన రాష్ట్రములో పది లక్షలకుపైగా ఉన్నారనీ, వీరు పారిశ్రామిక కార్మికులవలె సంఘటితమై తమ హక్కులు సాధించుకోవాలని సలహా ఇచ్చారు.

శ్రీ డి. వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు.

....—

రాష్ట్రంలో కంపెనీల చట్టం నిర్వహణ వ్యవహారాలు

జనవరి వివరాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 15

పదకోట్లరూపాయల మూలధనము గల హిందుస్థాన్ ఎల్లాయిడ్ కెమికల్స్ లిమిటెడ్ అన్నకంపెనీ, 25లక్షల రూ.ల మూలధనంగల మరో పబ్లిక్ కంపెనీ- పి.ఆర్.ఎస్. స్టీల్స్ మరియు ఎల్లాయిస్ లిమిటెడ్ అన్న మరొక పబ్లిక్ కంపెనీ, మరో 10 ప్రయివేటు కంపెనీలు మొత్తం మూలధనం రూ28,90,000 1965 జనవరి నెలలో నమోదయినాయి. విశాఖపట్టణం వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్ట్సుఅన్న పబ్లిక్‌కంపెనీ మూసివేయబడింది. గయ్యాళ్ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఒక ప్రయివేటుకంపెనీద్దుఅయ్యాయి. ఒక ప్రయివేటు కంపెనీ పేరు కాకినాడ రాధాస్వామి పైనాన్స్‌కార్పొరేషన్ ప్రయివేటు లిమిటెడుగా మార్చబడింది.

వార్షికజాబితాలు, అయవ్యయాల పట్టికలు, ఆమోదాలు, వాటాదార్ల అర్హతల ప్రకటనలు, లెక్కల జాబితాలు పంపనందుకు న్యాయస్థానంలో తొమ్మిది ఫిర్యాదులు దాఖలు చేయబడ్డాయి. మరో మూడు కేసులలో న్యాయస్థానాలు తీర్పులిచ్చి మొత్తం వెయ్యిరూపాయల జరిమానా విధించబడింది.

నజీవ దహనం పాలైన సబిన్స్‌పెక్టర్ల కుంబాలకు సహాయం

రు. 50వేల వసూలుకు సన్నాహాలు

కోయ బుత్తూరు, ఫిబ్రవరి 15

తిరుపూర్‌లో జనం తిరగబడి ఇరువురు సబిన్స్‌పెక్టర్లను సజీవంగా దహనంచేసిన సంఘటనకు సంబంధించి కేంద్రహోం మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రకటనచేశారు.

ఆ సబిన్స్‌పెక్టర్లు ఇద్దరి కుటుంబాలకు సహాయంగా ప్రజలనుండి పదివేల రూపాయలు వసూలు చేయడానికి మద్రాసు శాసనసభ్యులు శ్రీ ఎన్. మహాలింగం, శ్రీ కె.ఎన్. పళనిస్వామి గౌండర్‌లు అంగీకరించినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

— —

వచ్చే ఎడు హిందీ లేక మరాఠీలో ప్రసంగం

ఉభయ శాసనసభలకు

మహారాష్ట్ర గవర్నర్ హామీ

బొంబాయి ఫిబ్ర 15

మహారాష్ట్ర గవర్నర్ డా॥ పి. వి. చెరియన్ ఈవేళ మహారాష్ట్ర ఉభయ శాసనసభల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆంగ్లములో తన ప్రసంగాన్ని చదివారు. వచ్చే సంవత్సరం శాసనసభలో హిందీలోగాని మరాఠీలోగాని తన ప్రసంగాన్ని చదువడానికి కృషిచేయగలనని ఈ ప్రసంగములో ఆయన పేర్కొన్నారు.

డా॥ చెరియన్ బడ్జెట్ సమావేశాల తొలిదినం సమావేశములో ప్రసంగించడానికిఉద్యుక్తంకాగా నేప్రతిపక్షనాయకుడు శ్రీ కృష్ణరావు ధులుప్ లేచి గవర్నర్ మరాఠీలో నో హిందీలోనో ప్రసంగం చదవాలని కోరారు.

గవర్నర్ చిరునవ్వుతూ తనకా రెండు భాషలు రావన్నారు! శ్రీ ధులుప్ కనీసం వచ్చే సంవత్సరానికయినా గవర్నర్ ఆ ప్రయత్నము చేయాలన్నారు. "ప్రయత్నిస్తాను" అని పేర్కొని శ్రీ పి. వి. చెరియన్ తన ప్రసంగాన్ని చదివారు.

నోటీసు

రాపెల్లి రాజేశ్వరి W/O రాపెల్లి భూమయ్య

అహమ్మదునగరముగారికి

ఇరుమూరుగా తెలియజేయునదియేమనగా మన ఇరువురికి వివాహమయ్యి ఏడు సంవత్సరములు గతించినవి. కాని రెండు సంవత్సరములకు పూర్వము నీవు అకారణముగా నీ పుట్టింటికెళ్ళి తిరిగి రాలేదు. ఎన్నియో పర్యాయములు నీవు నాతో చేరి వివాహజీవితము గడుపుమని కోరితిని కాని నీవు నా కోరికను అలక్ష్యము చేయుచుంటివి. నీ ప్రవర్తన రోజురోజుకు విపరీతముగా గోచరించుచున్నది.

కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది యేమనగా ఈ నోటీస